ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## జర్నలిస్టుల నినాదాలతో దద్దరిల్లిన మహానగరం



THURSDAY 4TH DECEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 244 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 4 డిసెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 244 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# భూదార్ కార్డులపై ప్రభుత్వం కీలక నిర్ణయం

### భూ భారతిని సమగ్రంగా తయారు చేశాం

### ప్రజలు మెచ్చే విధంగా భూభారతి చట్టం

### రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి



భూదార్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భూ భారతిలో నియమ నిబంధనలు కఠినతరం చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లకుండా భూ భారతిని సమగ్రంగా తయారు చేశామన్నారు. 9 లక్షల ఫిర్యాదుల్లో న్యాయపర మైనవి పరిష్కరించినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలోని ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామని తెలిపారు. మిగతా 2లో

# ప్రతి ఒక్క లబ్దిదారుడికి ఇందిరమ్మ ఇల్లు

### ఐదేండ్లలో 17లక్షల ఇందిరమ్మ ఇండ్లు

### హుస్నాబాద్‌లో బహిరంగ సభలో మంత్రి వివేక్

**సిద్దిపేట,డిసెంబర్3నేషనలిస్ట్ వాయిస్**

ఐదేళ్లలో ప్రతి ఒక్క లబ్దిదారుడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న భారీ బహిరంగ సభల్లో ఆయన మాట్లాడారు. మిగతా 2లో

మిగతా 2లో



### సభా హక్కుల ఉల్లంఘన ఇస్తే

# గట్టిగా జవాబిస్తా

### కుక్క వ్యవహారంపై రేణుకా చౌదరి ఘాటు స్పందన



కాంగ్రెస్ ఫైర్‌బ్రారడ్ ఎంపీ రేణుకా చౌదరి తన కారులో ఒక కుక్కను తీసుకుని పార్లమెంటు ఆవరణలోకి రావడం ఇటీవల సంచలనమైంది. ఎంపీలకు కల్పించిన హక్కులకు ఇది విరుద్ధమని బీజేపీ దీనిపై మండిపడగా, ఆమెపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం ప్రవేశపెట్టనున్నారనే ప్రచారం జరిగింది. దీనిపై పార్లమెంటు వెలుపల ఆమెను మీడియా బుధవారంనాడు ప్రశ్నించినప్పుడు ఆమె 'బౌ బౌ' అంటూ రియాక్షన్ ఇచ్చారు. 'ఇంతకంటే ఏమి చెప్పాలి? తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు చూద్దాం. సమస్య ఏముంది? అది వచ్చినప్పుడు గట్టి సమాధానమిస్తాను' అని చెప్పారు. పార్లమెంటు సమావేశాల రేణుకా చౌదరి కారులో ఒక శునకాన్ని తీసుకుని పార్లమెంటు ఆవరణలోకి వచ్చారు. వెంటనే భద్రతా సిబ్బంది ఆ కుక్కను వెనక్కి పంపేశారు. తాను రోడ్డుపై వస్తున్నప్పుడు రెండు వాహనాలు ఢీకొని మధ్యలో కుక్కపిల్ల కనిపించిందని, అది గాయపడి ఉంటుందని భావించి కారులో తీసుకువచ్చానని, ఇక్కడకు వచ్చిన వెంటనే ఆ కుక్కను తన ఇంటికి పంపించేశానని చెప్పారు. ఇందులో సమస్య ఏముందని ప్రశ్నించారు. రేణుకా చౌదరి చర్యను బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ తప్పుపట్టడంతో ఆమె తిరిగి స్పందించారు. కాలుష్యంతో జనం చనిపోతున్నారు. దానిపై ఎవరికీ ఎలాంటి బాధ లేదు. బీఎల్ఓలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వాళ్ల కుటుంబాలు అతలాకుతలమవుతున్నాయి. అయినా వాళ్లకు ఎలాంటి పట్టింపూ లేదు. కార్మిక చట్టాలు రుద్దుతున్నారు. సంచార్ సాథీ యాప్ బలవంతంగా మనపై రుద్దుతున్నారు. కానీ రేణుకా చౌదరి కుక్క అందరికీ ఆందోళనకరమైన విషయంగా కనిపిస్తోంది. ఇంతకంటే ఏమి చెప్పాలి? మూగజీవాలను నేను ప్రేమిస్తూనే ఉంటాను' అని అన్నారు.

# తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం



### రాజ్‌నాథ్ సహా పలువురు కేంద్రమంత్రులకు ఇన్విటేషన్

### భట్టితో కలసి ఆహ్వానించిన సిఎం రేవంత్

### దేవుళ్లపై వ్యాఖ్యలను వక్రీకరించారని ఆగ్రహం

### ఢిల్లీ మున్సిపల్ ఉప ఎన్నికల్లో

# బిజెపి సత్తా

### 12 స్థానాల్లో 7 గెలుపు..ఆప్‌కు 3 సీట్లు

### కాంగ్రెస్, ఫార్వర్డ్ బ్లాక్‌కు చెరో సీటు



ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ పైచేయి సాధించింది. 12 స్థానాల్లో 7 స్థానాలు గెలుచుకుంది. ఫిబ్రవరి అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన గెలుపును పదిలం చేసుకుంది. మిగతా 2లో

# రియల్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ

### - కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు



క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే తెలంగాణ ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' హిల్ట్ పాలసీని తీసుకొచ్చిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ ఉందని ఆరోపించారు. దిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. పారిశ్రామికవాడలో పనిచేస్తున్న వారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. మిగతా 2లో

# మహానరగంగా ఇక హైదరాబాద్

### -జిహెచ్‌ఎంసిలో 27 మున్సిపాటలిటీల విలీనం-మున్సిపల్ రికార్డులను స్వాధీనం

### -సిబ్బంది వివరాలు తెలియచేయాలని సూచనలు

### - జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రత్యేక ఆదేశాలు జారీ

:గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో 27 మున్సిపాలిటీల విలీనం ప్రక్రియ వేగవంతం అయింది. ఇప్పటికే ప్రభుత్వం పంపిన ఆర్డినెన్సుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. ప్రత్యేక ఆదేశాలను జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ జారీ చేశారు. 27 మున్సిపాలిటీల్లో రికార్డులను స్వాధీనం చేసుకోవాలని డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు ఇచ్చారు. జోనల్ కమిషనర్ పర్యవేక్షణలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లు రికార్డ్స్ స్వాధీనం చేసుకోవడంతో పాటు ప్రత్యేకంగా రికార్డ్స్ ప్రొఫార్మ రూపొందించాలని తెలిపారు. ఇక, 27 మున్సిపాలిటీల్లో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్ల బాధ్యతల జాబితాను జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ లో విలీనం అయ్యే 27 మున్సిపాలిటీలలో ఉన్న సిబ్బంది వివరాలను తక్షణమే అందించాలని పేర్కొన్నారు. రెగ్యులర్ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పూర్తి వివరాలు సమర్పించాల్సిందిగా లేఖ రాశారు. జీహెచ్‌ఎంసీలో మున్సిపాలిటీల ప్రక్రియ వేగవంతం చేసేందుకు అత్యవసరంగా ఈ డేటాను కోరినట్లు కమిషనర్ లేఖలో స్పష్టం



# సీఎం రేవంత్ రెడ్డి హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేసేది లేదు

- త్వరలోనే మరో 40వేల ఉద్యోగాల భర్తీ
- ఇప్పటికే 60వేల ఉద్యోగాలు భర్తీ చేశాం
- తెలంగాణ ఉద్యమ జ్వాలలకు కరీంనగర్ కేంద్రం
- ఎట్టి పరిస్థితుల్లోనూ గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం
- బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఏమయ్యిందో చూశాం
- రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం
- సమర్థులనే సర్పంచ్‌లుగా ఎన్నుకోండి
- హుస్నాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి

2లో



# రియల్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ

తెలంగాణ ప్రభుత్వం రైతులకు సహకారం అందించకుండా పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూరుస్తోందని విమర్శించారు. పారిశ్రామికవేత్తలకు ఒక విధానం.. రైతులకు ఒక విధానమా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూర్చేలా అవినీతి జీవోను తెచ్చారన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని వేల ఎకరాల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌లకు అనుమతిస్తే ట్రాఫిక్ పరిస్థితి ఏంటని నిలదీశారు.

## తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం

దేశ రాజధాని దిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలసి ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రధాని మోదీకి సీఎం విజ్ఞప్తి చేశారు. తులంగాణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-బెంగళూరు-చెన్నై బుల్లెట్ రైలు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ విస్తరణకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని అభ్యర్థించారు. పలువురు కేంద్ర మంత్రులతో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను కలిసిన సీఎం సమ్మిట్‌కు ఆహ్వానించారు. కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను సీఎం రేవంత్‌రెడ్డి కలిసి గ్లోబల్ సమిట్‌కు రావాలని కోరారు. తరవాత సిఎం రేవంత్ మీడియాతో చిట్‌చాట్‌లో ..తెలంగాణలో పదేళ్లు తన నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హిందూ సమాజంలాంటిదే కాంగ్రెస్ అని డీసీసీ అధ్యక్షులకు చెప్పానని సిఎం వివరించారు. పార్టీ నేతగా ఎలా పనిచేయాలనేది వివరించే క్రమంలో చెప్పానన్నారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ కోల్పోవడంతో భాజపా దీన్ని వివాదం చేస్తోందని మండిపడ్డారు. పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన వ్యాఖ్యలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారని విపక్షాలపై మండిపడ్డారు. ఉత్తర భారతంలోనూ తనను పాపులర్ చేస్తున్నందుకు సంతోషమని వ్యాఖ్యానించారు. తాను కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన విషయాల్లో ముందు వెనక కట్ చేసి కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు తెలంగాణలో తన నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు.

## ప్రతి ఒక్క లబ్దిదారుడికి ఇందిరమ్మ ఇల్లు

ఐదేండ్లలో 17లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. పేదల కోసం రేషన్ కార్డుపై సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ÷ర్ అయ్యారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లుఇస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ సర్కార్లో కేసీఆర్ కుటుంబ సభ్యులు తమ ఆస్తులు పెంచుకుని రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు మంత్రి వివేక్. బీఆర్ఎస్ అప్పులకు నెలకు రూ. 5 వేల కోట్ల మిత్తీలు కడుతున్నామని చెప్పారు. యంగ్ ఇండియా స్కూళ్లతో విద్యారంగంపై భారం తగ్గుతుందన్నారు. హుస్నాబాద్ లో అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సర్కార్ చేసిన అభివృద్ధితోనే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలిచిందన్నారు వివేక్. కేటీఆర్ ఒక ఫెయిల్యూర్ లీడర్ అని..ఆయన నాయకత్వంలో పనిచేయాలో లేదో ఆ పార్టీ కార్యకర్తలు తెలుసుకోవాలన్నారు.

## ఢిల్లీ మున్సిపల్ ఉప ఎన్నికల్లో బిజెపి సత్తా

దశాబ్దానికి పైగా అధికారంలో కొనసాగి పది నెలల క్రితం అధికారాన్ని కోల్పోయిన ఆమ్ ఆద్మీ పార్టీ 3 సీట్లు గెలుచుకుని రెండో స్థానానికి పరిమితమైంది. కాంగ్రెస్ పార్టీ ఒక సీటును దక్కించుకోగా, మరో సీటును ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ గెలుచుకుంది. ఎంసీడీ ఉప ఎన్నికల్లో బీజేపీ ఏడు సీట్లు దక్కించుకున్నప్పటికీ మొత్తం 12 సీట్లలో ఇంతకుముందు 9 సీట్లు బీజేపీవే. ఇప్పుడు కోల్పోయిన రెండు సీట్లలో ఒక సీటు కాంగ్రెస్, మరొకటి ఏఐఎఫ్‌బీ చేజిక్కించుకున్నాయి. 2022లో జరిగిన పూర్తిస్థాయి ఎన్నికల్లో ఆప్ గెలుచుకున్న చాందినీచౌక్‌ను ఇప్పుడు బీజేపీకి చెందిన సుమన్ గుప్తా గెలుచుకోవడం ఆ పార్టీకి సానుకూల పరిణామం. 2022లో గెలుచుకున్న నరైన వార్డును తిరిగి ఆప్ నిలబెట్టుకుంది. బీజేపీ రెండు సీట్లు కోల్పోయినప్పటికీ ఎంసీడీలో ఆ పార్టీ ఆధిపత్యానికి ఢోకా లేదనే చెప్పాలి. మొత్తం 250 సీట్లలో బీజేపీకి ప్రస్తుతం 122 సీట్లు ఉండగా, ఆప్ 102 స్థానాలు కలిగి ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం తర్వాత ఎంసీడీ ఉప ఎన్నికలు రావడంతో ముఖ్యమంత్రి రేఖాగుప్తాకు ఇది పరీక్షగా అందరూ భావించారు. అయితే ఆమె సునాయాసంగా పరీక్షలో నెగ్గారు. ఆప్ ఢిల్లీ యూనిట్ బాధ్యతలు తీసుకున్న సౌరభ్ భరద్వాజ్‌కు కూడా ఇది తొలి ఎన్నికలే అయినప్పటికీ ఆయన కూడా ఎలాంటి సీటు కోల్పోకుండా ఎన్నికలను గ్టటెక్కించారని చెప్పవచ్చు. గ్రేటర్ కైలాశ్, షాలిమార్ బాగ్ బి, అశోక్ విహార్, చాందినీ చౌక్, చాందినీ మహల్, డిచావున్ కలాన్, నరైన, సంగమ్ విహార్ ఏ, దక్షిణ్ పురి, ముండ్కా, వినోద్ నగర్, ద్వారకా బి వార్డుల్లో ఈ ఉప ఎన్నికలు జరిగాయి. వార్డు కౌన్సిలర్లు అసెంబ్లీకి ఎన్నిక కావడంతో 11 వార్డులకు ఖాళీలు ఏర్పడ్డాయి. కాంగ్రెస్ పార్టీ సంగమ్ విహార్-ఏలో మాత్రమే గెలిచింది. ఆ పార్టీ అభ్యర్థి సురేష్ చౌదరికి 12,766 ఓట్లు పోలయ్యాయి. బీజేపీ అభ్యర్థికి 3,628 ఓట్లు వచ్చాయి. చాందినీ మహల్ వార్డును ఎఐఎఫ్‌బీ అభ్యర్థి మహమ్మద్ ఇమ్రాన్ గెలుచుకున్నారు. దక్షిణపురి,ముండ్కా, నరైనా వార్డులను ఆప్ గెలుచుకుంది. తక్కిన ఏడు వార్డుల్లోనే బీజేపీ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు.

# భవిత కేంద్రాలతో దివ్యాంగుల మానసిక అభివృద్ధి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి భవిత కేంద్రం ప్రారంభం

భవిత కేంద్రాల్లో ప్రత్యేక విద్యా విధానం ద్వారా దివ్యాంగ పిల్లలు మానసికంగా అభివృద్ధి చెందుతారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన భవిత కేంద్రాన్ని (ప్రత్యేక అవసరాలు గల పిల్లల పాఠశాల) జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ భవిత కేంద్రాల్లో ప్రత్యేక పద్ధతిలో విద్యా బోధన ద్వారా దివ్యాంగ విద్యార్థుల్లో ఎంతో మార్పు కనిపిస్తోందని తెలిపారు. చిన్న వయసులోనే భవిత కేంద్రంలో చేర్పిస్తే ప్రత్యేక అవసరాలు గల పిల్లలు తల్లిదండ్రుల అవసరం లేకుండానే సొంతంగా వారి పనులు చేసుకునే స్థాయికి చేరుకోగలరని అన్నారు. జిల్లాలో "దివ్య దృష్టి" కార్యక్రమం ద్వారా ప్రభుత్వ అంధుల, బధిరుల పాఠశాల, భవిత కేంద్రాలను ఎంతగానో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అక్కడ చదివే పిల్లల అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. అధికారులకు, పాఠశాలలు, ఆసుపత్రుల సిబ్బందికి సైగల భాష నేర్పడం ద్వారా బధిరుల భావాలను వారు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. భవిత కేంద్రాల్లో పని చేస్తున్న ప్రత్యేక విద్య బోధించే ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని అన్నారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ దివ్యాంగుల కోసం జిల్లాలో అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. దివ్యాంగుల పాఠశాలలు, భవిత కేంద్రాల్లో అన్ని రకాల సదుపాయాలను కల్పించామని తెలిపారు. భవిష్యత్తులో దివ్యాంగ విద్యార్థుల చదువుకు, వారి అభివృద్ధికి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో మల్హోత్ర, విద్యా శాఖ కో ఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్ ఎంఈఓ శ్రీనివాస్, డిఈ కృష్ణ కుమార్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు. బుధవారం బోధనలో ప్రతి విద్యార్థి పాల్గొనాలి మహాత్మా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బోధన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. విద్యార్థులతో పాఠాలు చదివించారు. కొందరు విద్యార్థులు పాఠాలు సరిగ్గా చదవకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. 10వ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రతి రోజు పాఠాలు బిగ్గరగా చదవించాలని అన్నారు. బుధవారం





భోదనలో ప్రతి విద్యార్థిని భాగస్వామ్యం చేయాలని, ప్రతి ఒక్కరితో పాఠాలు చదివించాలని ఆదేశించారు. విద్యార్థులు పట్టుదలతో నేర్చుకోవాలని, అర్థం కానీ సబ్జెక్ట్ ను ఉపాధ్యాయుల ద్వారా మరోసారి అడిగి తెలుసుకోవాలని తెలిపారు.

# మంత్రి పొన్నం ప్రతిపాదనలపై సానుకూల స్పందన

## హుస్నాబాద్ అభివృద్ధికి సీఎం గ్రీన్ సిగ్నల్

హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.బుధవారం సిఎం హుస్నాబాద్ పర్యటన సందర్భంగా... స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గానికి సంబంధించిన కీలక ప్రతిపాదనలను సీఎం ముందుంచారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీటిపై వెంటనే సానుకూలంగా స్పందించి, ప్రజా పాలన ప్రభుత్వంలో హుస్నాబాద్ అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని హామీ ఇవ్వడం స్థానిక ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతోంది. ?మంత్రి పొన్నం ప్రభాకర్ సమర్పించిన ప్రతిపాదనల్లో మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత దక్కింది. ముఖ్యంగా, హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూ.60 కోట్ల అంచనా వ్యయంతో సమగ్ర తాగునీటి సరఫరా పథకాన్ని అమలు చేయాలని కోరారు. దీని ద్వారా పట్టణంలోని ప్రతి ఇంటికీ 24 గంటల పాటు స్వచ్ఛమైన తాగునీరు అందించడం లక్ష్యం.?అదే విధంగా, పట్టణ పారిశుధ్యం, ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచేందుకు సముచిత డ్రెయినేజీ వ్యవస్థ నిర్మాణం కోసం రూ.80 కోట్లతో ప్రతిపాదనను ముఖ్యమంత్రి ముందుంచారు. ఈ రెండు ప్రాజెక్టులకు సంబంధించిన మొత్తం రూ.140 కోట్ల ప్రతిపాదనలపై సీఎం సానుకూలంగా స్పందించి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు.అలాగే ?రింగ్ రోడ్, విద్యాభివృద్ధి ?పట్టణాభివృద్ధిని వేగవంతం చేసేందుకు హుస్నాబాద్ చుట్టూ రింగ్ రోడ్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనను కూడా మంత్రి సమర్పించారు. ఈ రింగ్ రోడ్ నిర్మాణం పూర్తయితే రవాణా సౌకర్యాలు మెరుగుపడి, పట్టణ పరిధి మరింత విస్తరిస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలను పెంచేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కూడా సీఎంను అభ్యర్థించారు.?మహిళా సాధికారత, వ్యవసాయాభివృద్ధి ?మహిళా సాధికారతను పెంచే లక్ష్యంతో, నియోజకవర్గంలోని స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా) మహిళలకు సంపూర్ణ (స్యాచురేషన్) మోడ్‌లో డైరీ పశువులను సరఫరా చేసే పథకాన్ని అమలు చేయాలని మంత్రి ప్రతిపాదించారు. దీని ద్వారా మహిళల ఆర్థిక స్థిరత్వం, జీవనోపాధి పెరుగుతాయని వివరించారు.?వ్యవసాయ రంగానికి జీవనాడి అయిన గౌరవెల్లి సాగునీటి ప్రాజెక్టు మిగిలి ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు మంజూరైన నిధులను తక్షణమే విడుదల చేయాలని కూడా మంత్రి ప్రభాకర్ ముఖ్యమంత్రిని కోరారు. ప్రాజెక్టు పూర్తయితే, వ్యవసాయాభివృద్ధికి మరింత ఊతమిస్తుందని పేర్కొన్నారు.?మంత్రి సమర్పించిన ఈ సమగ్ర





ప్రతిపాదనలన్నింటిపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూల స్పందన వ్యక్తం చేస్తూ, ఈ పనులు త్వరలోనే పూర్తి చేస్తామని, హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా పాలన ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని హామీ ఇచ్చారు.

# హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేసేది లేదు

రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వంలో ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. బుధవారం హుస్నాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.262.68 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.ఇచ్చిన హామీ మేరకు త్వరలో మరో 40వేల ఉద్యోగాల భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. శ్రీకాంతాచారి స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60వేల ఉద్యోగాలు ఇచ్చాం. ప్రజాపాలన రెండున్నరేళ్లు పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తాం అన్నారు. పనిచేసే వాడిని, మంచోడిని గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. వీలైనంత వరకు సర్పంచ్ లను ఏకగ్రీవం చేసుకోవాలని సూచించారు. పొంకనాలు కొట్టే వాడిని సర్పంచ్ గా ఎన్నుకోవద్దని చెప్పారు. ఎడ్యుకేషన్,ఇరిగేషన్ పై మా ప్రభుత్వం దృష్టి పెట్టింది. నెహ్రూ స్ఫూర్తితోనే మేం ముందుకెళ్తున్నాం. లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయ్యింది. ఆనాడు ఎస్ఆర్ఎస్పీని నెహ్రూ కడితే ఇప్పటికీ చెక్కు చెదరలేదు. ఆనాడు కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే దేశానికి సేవలు అందిస్తున్నాయి. రూ.2 లక్షల రుణామాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం మాదే. వ్యవసాయం దండగ కాదు..పండగ చేసి నిరూపించాం. లక్షా4 వేల కోట్లు రైతుల కోసం మా ప్రభుత్వం ఖర్చు చేసింది. మహిళలకు ఫ్రీ బస్సులే కాదు..బస్సు ఓనర్లను చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అప్పగించాం. అడిగిన ప్రతీ పేద ఇంటికి రేషన్ కార్డు ఇచ్చాం. ఆనాడు దొడ్డు బియ్యం ఇస్తే పశువులకు దాణ పెట్టేవాళ్లు. మా ప్రభుత్వం వచ్చాక సన్నబియ్యం ఇస్తున్నాం. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లునిర్మిస్తున్నాం. హుస్నాబాద్ లో దేవుళ్లేమైనా పాలించారా?. హుస్నాబాద్లో గౌరెల్లి రిజర్వాయర్ ఎందుకు పూర్తి కాలేదు. పదేండ్లు హుస్నాబాద్ నిర్లక్ష్యానికి గురైంది. గౌరెల్లి రిజర్వాయర్లు పూర్తి చేసే భాధ్యత నాది. ఆనాడు సిద్దిపేట,సిరిసిల్ల ,గజ్వేల్ నియోజకవర్గాలే అభివృద్ధి అయ్యాయి. ఐటీఐ కాలేజీలన్నింటిని ఏటీసీలుగా మార్చాం. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి నెలనెలా రూ.2వేలు ఇస్తున్నాం. అని రేవంత్ అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ హుస్నాబాద్ నుంచే.. బహుజనులు దండు కట్టి ఉద్యమించారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం ఇక్కడి నుంచే ఉవ్వెత్తున ఎగసిపడిందని గుర్తుచేశారు. 2004లో కరీంనగర్ గడ్డ నుంచే తెలంగాణ ఇస్తానని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. 2014లో స్వరాష్ట్ర ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారని వ్యాఖ్యానించారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తున్నామని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో నిధులు ఎక్కువగా ఇచ్చారని.. మిగిలిన ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. హుస్నాబాద్‌కు పదేళ్లు నిధులెందుకు ఇవ్వలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు ఎన్ని నిధులైనా ఇచ్చి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో లాగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేయబోనని చెప్పుకొచ్చారు. గత పదేళ్లలో ఎవ్వరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా అలస్వతం ప్రదర్శించారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఎస్ఆర్ఎస్పీ ఎలా ఉందో?.. బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలి. దేశంలో అత్యధికంగా వరిని పండించేది మన రాష్ట్రంలోనే. వ్యవసాయం అంటే దండగ కాదు.. పండగ అని చేసి చూపించింది మన ప్రభుత్వమే. రాష్ట్రంలో రైతుల కోసం రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు పెట్టాం. రాష్ట్రంలో వందలాది బస్సులకు ఆడబిడ్డలు యజమానులు అయ్యారు. 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. రూ.22,500 కోట్లు పేదల ఇళ్ల కోసం ఖర్చు చేస్తున్నాం. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు అన్నీ పూర్తయ్యాయి. కానీ, హుస్నాబాద్ నియోజకవర్గంలోని గౌరెల్లి ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదు. గత పాలకుల మాదిరిగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చెయ్యం. త్వరలో గౌరెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం అని సీఎం ప్రకటించారు. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ లో రూ. 262.78 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ. 44.12 కోట్లతో హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 45.15 కోట్లతో హుస్నాబాద్‌లో ం÷ుఅ ఏర్పాటుతో పాటు రూ. 20 కోట్లతో హుస్నాబాద్ మునిసిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే, రూ. 8.60 కోట్లతో ఖిం యూనిట్ ఆఫీస్ కు శంకుస్థాపన చేశారు.

# భూదార్ కార్డులపై ప్రభుత్వం కీలక నిర్ణయం

భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధం చేశామని, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వాటిని పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడి ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. భూదార్ కార్డులు సిద్ధం చేశామని.. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత అందజేస్తామని చెప్పుకొచ్చారు. రెండో విడతలో 373 నక్షలేని గ్రామాల్లో సర్వే చేస్తామని..ఎన్నికల తర్వాత భూదార్ కార్డులు అందజేస్తామని తెలిపారు. రెండేళ్ల ప్రజా పాలనలో కేసీఆర్ హయాంలో తీసుకువచ్చిన ధరణిని బంగాళాఖాతంలో వేశామని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలో ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామన్నారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధంగా ఉన్నాయన్నారు. భూభారతి చట్టంతో రైతులందరికీ మేలు జరుగుతుందన్నారు. ధరణిని బీఆర్ఎస్ సర్కార్ విదేశీ సంస్థకు అప్పగించిందని చెప్పారు. కాంగ్రెస్ పవర్లోకి వచ్చాక భూ భారతిని కేంద్ర సంస్థకు అప్పగించామన్నారు. భయంకరమైన ధరణి వెబ్ సైట్ ను బంగాళాఖాతంలో పడేశామన్నారు. స్థానిక ఎన్నికల తర్వాత నక్షల్లేని గ్రామాల్లో సర్వేలు చేసి భూధార్ కార్డులిస్తామని తెలిపారు. ధరణి వెబ్ సైట్ తో బీఆర్ఎస్ రెవెన్యూ వ్యవస్థను కుప్పకూల్చిందన్నారు.ప్రజలు మెచ్చే భూ భారతి చట్టాన్నితమ ప్రభుత్వంలో తీసుకువచ్చామని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్ట్ కింద నక్షలేని 5గ్రామాల్లో భూ సర్వే పూర్తి చేశామని వివరించారు. ఇవాళ(బుధవారం) తెలంగాణ సచివాలయంలో మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడారు. 6వేల మంది వీఆర్ఏలను నియమించామని తెలిపారు. 490మంది సర్వేయర్లకు లైసెన్స్‌లు ఇచ్చామని చెప్పుకొచ్చారు. ఒక్కో రెవెన్యూ గ్రామానికి సర్వేయర్లను అలాట్ చేశామని తెలిపారు. రోవర్స్ కొనుగోలు చేసి సర్వేయర్లకు అప్పగిస్తున్నామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా కుప్ప కూల్చారని..తమ ప్రభుత్వం సరిచేస్తున్నామని వివరించారు. 59 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను అధునాతనంగా నిర్మిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# ఎన్నికల శిక్షణా కేంద్రాలను పరిశీలించిన సాధారణ పరిశీలకులు వి. సర్వేశ్వర్ రెడ్డి.

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 3 /అక్షరం న్యూస్ :**

గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల పర్యవేక్షణకు నియమితులైన పరిశీలకులు వి. సర్వేశ్వర్ రెడ్డి బుధవారం జిల్లాలోని పలు మండలాలను సందర్శించి ఎన్నికల ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న లోపం చోటుచేసుకోకుండా అధికారులు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని ఆయన సూచనలు జారీ చేశారు.

ముందుగా ఆయన ఆర్వోలు ఏ ఆర్ ఓ ల శిక్షణ కేంద్రాలను సందర్శించారు. పరిశీలనలో భాగంగా పాల్వంచ మండలంలోని అనుబోస్ కాలేజీలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని తనిఖీ చేసి, శిక్షకులు ఇస్తున్న మార్గదర్శకాలు, శిక్షణ పాఠ్యాంశాలు, హాజరు రికార్డులు వంటి అంశాలను వివరంగా పరిశీలించారు. అనంతరం బర్గంపహాడ్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల , భద్రాచలం మండలంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాలను సందర్శించి సిబ్బందికి అందజేస్తున్న నామినేషన్ ప్రక్రియ, కోడ్ ఆఫ్ కండక్ట్, ఎన్నికల రోజున చేపట్టాల్సిన వివిధ విధులపై శిక్షణ నాణ్యతను సమీక్షించారు. శిక్షణా కేంద్రాల్లో మౌలిక వసతులు, సమృద్ధిగా ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ, "గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైనవి. ప్రతి ఆర్వో , ఏ ఆర్ ఓ లు ఎన్నికల సిబ్బంది చట్టబద్ధంగా తమకు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తగా నిర్వర్తించాలి అని అన్నారు. శిక్షణా దశలోనే అన్ని విధానాలు పూర్తిగా అవగాహన చేసుకుని తర్వాత క్షేత్రస్థాయిలో పనులు చేపట్టాలి. చిన్న తప్పిదం కూడా ఎన్నికల ప్రక్రియకు అంతరాయం కలిగించే అవకాశం ఉన్నందున ప్రతి చర్యలో జాగ్రత్త వహించాలి" అని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని సూచనలు, మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని ఆయన అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.తదుపరి నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన పరిశీలకులు లక్ష్మీదేవిపల్లి మండలంలోని జీపీ లక్ష్మీదేవిపల్లి, జీపీ శ్రీనగర్ కాలనీ అలాగే సుజాత్‌నగర్ మండలంలోని జీపీ సీతంపేట బంజారా, జీపీ సర్వారం కేంద్రాలను సందర్శించారు. నామినేషన్ స్వీకరణ, రికార్డు నిర్వహణ, భద్రత, సిబ్బంది హాజరు,



క్యూలైన్ వ్యవస్థ మొదలైన అంశాలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా కార్యాచరణ కొనసాగించాలని ఆదేశించారు.ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉందని పరిశీలకులు తెలిపారు.

ఈ పర్యసల్ లో సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాయకుడంటే 'మానే'లా...!

## ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి

## పదవి ఉన్నా లేకున్నా ప్రజా క్షేత్రంలోనే పార్టీని, ప్రజలను అంటిపెట్టుకొని ప్రజలతో ఆప్యాయత పలకరింపులు

## నిత్యం ప్రజా పోరాటాలు

### మానే గెలుపు భద్రాద్రి అభివృద్ధికి మలుపు




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 3/ అక్షరం న్యూస్ :**

ప్రజా సేవకు ప్రభుత్వ ఉద్యోగాన్ని విడిచాడు. రెండు దశాబ్దాలకు పైగా ప్రజాక్షేత్రంలో ముందుకు సాగాడు. పదవున్న లేకున్నా.. పోరాటాల్లో పాల్గొన్నాడు. ఆప్యాయ పలకరింపులు అయన సొంతం. ప్రజల,కష్ట సుఖాల్లో తోడునీడగా నిలిచాడు. రకరకాల ఇబ్బందులు వేధిస్తున్నా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగాడు. పార్టీని, ప్రజలను అంటిపెట్టుకొని రాజకీయ నేత ఇదిగో.. ఇలా ఉండాలి అని రాజకీయ రంగానికకే కొత్త భాష్యం చెప్పాడు భద్రాచలం సర్పంచ్ బరిలో నిలిచిన మానే రామకృష్ణ.

సిపిఎం, గోండ్వానా దండకారణ్య పార్టీ మద్దతుతో బిఆర్ఎస్ పార్టీ బలపరుస్తున్న మానే రామకృష్ణ భద్రాచలం సర్పంచ్ బరిలో నిలవడంతో అందరి దృష్టి మానేపైన పడింది. తన వీఆర్వో ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి మానే రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 2014 భద్రాచలం అసెంబ్లీ ఎన్నికల బరిలో టిఆర్ఎస్ పార్టీ తరఫున నిలిచి అంతంత మాత్రమే ఈ ప్రాంతంలో ఆదరణ ఉన్న ఆనాడే దాదాపు పదివేలకు పైగా ఓట్లను సాధించారు. అనంతరం రెండుసార్లు అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ టికెట్ తనకు దక్కకపోయినప్పటికీ హుందాగా నిలిచి బిఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం పరితపించాడు.

భద్రాచలం నియోజకవర్గం నుంచి ఎప్పటికైనా ఎమ్మెల్యే అవుతాను అన్నది మానే ప్రగాఢ విశ్వాసం. ప్రస్తుతం గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పార్టీ అధిష్టానం సూచన మేరకు భద్రాచలం గ్రామపంచాయతీ అభ్యర్థిగా రంగంలో దిగారు. సుదీర్ఘ అనుభవం ఉన్న మానే రామకృష్ణ పట్లనే స్థానికుల మద్దతు ఉందనేది యదార్థం. ఆప్యాయత పలకరింపులు, నిరాడంబర స్వభావం, వివాద రహితుడుగా ఉండటం, అన్నిటికంటే అందరూ కలిసి మెలిసి జీవించాలన్నదే ఆయన ప్రధాన లక్షణం.

అందుకే మానే నాయకత్వాన్ని అందరూ ఇష్టపడుతుంటారు. అజాతశత్రువు అనే పదానికి నిలువెత్తు నిదర్శనం మానే రామకృష్ణ అని చెప్పవచ్చు. భద్రాచలం రాజకీయాలు ప్రతి ఒక్కరికి తెలిసినవే. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బి.ఆర్.ఎస్ నుంచి గెలిచి గెలుపు వాసన మరిచిపోక ముందే భద్రాచలం ఎమ్మెల్యే పక్క పార్టీలోకి దూరి ప్రజలకు, పార్టీకి ఎంత హ్యాండ్ ఇచ్చాడో స్థానికులకు తెలియనిది కాదు. ప్రస్తుతం బిజెపి తరఫున, టిడిపి మద్దతుతో బరిలో నిలిచాను అని చెప్పుకుంటున్న అభ్యర్థి నిన్నటి వరకు కాంగ్రెస్ కండువా కప్పుకుని ప్రస్తుతం బిజెపి తీర్థం పుచ్చుకున్నాడు. కోట్లు గుమ్మరించైనా సర్పంచి పదవి కొట్టేద్దామని కలలుగంటున్నాడు. ఇది భద్రాద్రి కొందరి రాజకీయ నేతల కుట్రలు. ఇవన్నీ స్థానిక ప్రజలకు అర్థం కావటం లేదని భావిస్తున్నారు. తప్పు సుమా ...! భద్రాచలం ప్రజలు చాలా తెలివైన వారు. ఆలోచన పరులు. దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా పది రూపాయలు ఖర్చు పెట్టకపోయినా, నిత్యం ప్రజల మధ్య నిలిచిన కమ్యూనిస్టు ఆదివాసీ నేతలను ఎమ్మెల్యే, ఎంపి, సర్పంచ్ లను చేసిన ఘనత భద్రాచలం వాసులది.

భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికల్లో మరోసారి ధర్మం, అధర్మం మధ్య యుద్ధం ఆసన్నమైంది

. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. చక్కని తీర్పు ఇచ్చేందుకు సన్నద్ధమవుతున్నారు.
దాదాపు అన్ని వర్గాల ప్రజలు మానే రామకృష్ణ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నారు.
అదేవిధంగా బి ఆర్ ఎస్, సిపిఎం, గోండ్వానా దండకారణ్య పార్టీ వార్డ్ మెంబర్స్ ని గెలిపించడానికి సన్నద్ధమవుతున్నారు. రామ క్షేత్ర ప్రగతి మానేలాంటి యువనాయకత్వంతోనే సాధ్యమవుతుందని ప్రజలు గట్టిగా విశ్వసిస్తున్నారు. ఎవరెన్ని డబ్బులు వెదజల్లినా...! అంతిమ విజయం మానే రామకృష్ణనే వరిస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు

# జర్నలిస్టుల నినాదాలతో దద్దరిల్లిన మహానగరం

## తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్టుల మహా ధర్నా గ్రాండ్ సక్సెస్ రిటైర్డ్ జర్నలిస్టులకు ప్రభుత్వం పెన్షన్ ఇవ్వాలీ టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు : కె. విరాహత్ అలీ

**హైదరాబాద్/ మసబ్ ట్యాంక్ /డిసెంబర్03/ అక్షరం న్యూస్:**

పన్నెండేండ్లుగా నిర్లక్ష్యానికి గురవుతున్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ. మాసాబ్ ట్యాంక్ లోని సమాచార కమిషనర్ కార్యాలయం ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూ.డబ్ల్యు.జె)ఆధ్వర్యంలో బుధవారం నాడు జరిగిన మహా ధర్నా అనూహ్యరీతిలో విజయవంతం అయ్యింది. టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్టుల మహా ధర్నా పిలుపుపై స్పందించి, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో పాటు రాష్ట్ర నలుమూలల నుండి ఏంతో ఉత్సాహంగా, భారీగా జర్నలిస్టులు తరలివచ్చారు. జర్నలిస్టుల నినాదాలతో మహానగరం రోడ్లన్నీ దద్దరిల్లాయి. సమాచార శాఖ చరిత్రలో, ఆ కార్యాలయం వద్ద ఇంత పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ధర్నా చేయడం ప్రప్రథమని పోలీసు అధికారులతో సహా పలువురు సీనియర్ పాత్రికేయులు చర్చించుకోవడం విశేషం. ఈ మహా ధర్నాకు యూనియన్ అనుబంధ సంస్థలైన తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్, తెలంగాణ వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్, తెలంగాణ చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం, మహిళా జర్నలిస్టుల విభాగం, తెలంగాణ ఉర్దూ జర్నలిస్టుల సమాఖ్యలతో పాటు హైదరాబాద్ ప్రెస్ క్లబ్, జూబ్లీహిల్స్ హౌజింగ్ సొసైటీ, జవహర్ లాల్ హౌసింగ్ సొసైటీ, టీజేఏలు సంపూర్ణ మద్దతును ప్రకటించి మహా ధర్నాలో భాగస్వామ్యమయ్యాయి. ధర్నాలో పాల్గొని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని, రిటైర్డ్ జర్నలిస్టులకు ప్రభుత్వం పెన్షన్ ఇవ్వాలని తదితర డిమాండ్ల ప్రభుత్వం ముందుంచారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన ఈ మహా ధర్నాలో, ఇండియన్




జర్నలిస్ట్స్ యూనియన్ స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం. ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ,ఉప ప్రధాన కార్యదర్శి కలుకూరి రాములు ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, నగునూరి శేఖర్, చిన్న పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ్ కుమార్ రెడ్డి, రమేష్, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, కె.ఎన్.హరి,
వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, హరీష్, జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గోపరాజు, యూనియన్ రాష్ట్ర నాయకులు వి. యాదగిరి, కె. శ్రీకాంత్ రెడ్డి,మధు గౌడ్, ఫైసల్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఏ. రాజేష్, ఉర్దూ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్, సీనియర్ మహిళా జర్నలిస్టులు విమల, అత్తలూరి అరుణ, వాకటి మంజుల, కళ్యాణం రాజేశ్వరీ తదితరులు మాట్లాడారు.






## శివారు ప్రాంతాల అభివృద్ధి కి కట్టుబడి ఉన్నాము.... సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 3/ అక్షరం న్యూస్ :**

భద్రాచలం గ్రామ పంచాయతీ పరిధిలో గల జగదీష్ కాలనీ, ఎంపీ కాలనీ, ఏ ఎస్ ఆర్ కాలనీ, మనుబోతుల చెరువు, రాజీవ్ నగర్ కాలనీ, సీతారామ నగర్ కాలనీ, గోల్డుస్మిత్ కాలనీ,ఎంపీ కాలనీ అభివృద్ధి కి కట్టుబడి ఉన్నాము అని సిపిఎం, జీడీపి పార్టీ లు బలపరిచిన బి. ఆర్.ఎస్ సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ అన్నారు.బుధవారం నాడు బి ఆర్ స్, సిపిఎం, జీడీపి వార్డు అభ్యర్థుల విజయం కంక్షిస్తు 8వవార్డు సున్నం గంగ,15వ వార్డు ఊకె పుష్పలత, 17వ వార్డు కణితి రాధ, 18వ వార్డు తెల్లం కామేశ్వరి గెలిపి%శీ%చలన్నారు.ఎన్నికల ప్రచారం లో కూటమి నాయకులు గుండు శరత్, గడ్డంస్వామి, చింత అరుణ, కోర్స చినబాబు, వైవీ రావు, గౌతమి,లక్ష్మణ్, నాయుడు, మిడియం నాగమణి, స్వాతి, రవి, అన్ను, సాయిరాం తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ సీపీఎం జిడిపి అభ్యర్థులను గెలిపించండి.



**14వ వార్డులో కూటమి అభ్యర్థి వెంకట్రామారావు విస్తృత ప్రచారం**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 3/ అక్షరం న్యూస్ : స్థానిక సమస్యల పరిష్కారం కోసం టిఆర్ఎస్ సిపిఎం జిడిపి సర్పంచ్ అభ్యర్థి తోపాటు వార్డు సభ్యులను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని 14వ వార్డు కూటమి బలపరిచిన సిపిఐఎం అభ్యర్థి ఎర్రం శెట్టి వెంకట రామారావు కోరారు. బుధవారం అశోక కొత్త కాలనీలో నిర్వహించిన మహిళా జనరల్ బాడీ లో ఎర్రశెట్టి వెంకట రామారావు మాట్లాడుతూ. కొత్త కాలనీ ఏర్పడిన నాటి నుండి సిపిఐఎం పోరాట ఫలితంగానే సీసీ రోడ్డులు సైట్ ట్రైన్లు వీధి దీపాలు మౌలిక సదుపాయాలు కలిగాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు కనీసం కొత్త కాలనీ వైపు కన్నెత్తి కూడా చూడలేదని ఆయన ఆరోపించారు. కాలనీలో ఏ సమస్య వచ్చినా సొంత బిడ్డల నిలబడే సిపిఎం అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ప్రతి సంవత్సరం వరదల సందర్భంగా ఈ ప్రాంతంలో ప్రజలకు అండగా నిలిచేది కేవలం సిపిఎం కార్యకర్తలేనని వెంకట రామారావు గుర్తు చేశారు. ఈనెల 11 వ తారీకున జరిగే భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో సిపిఎం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ తోపాటు 20 వార్డులలో కూటమి బలపరిచిన అభ్యర్థులను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ జలపాటి సమావేశంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు చాట్ల శ్రీనివాసరావు శాఖ కార్యదర్శిలు ఝాన్సీ వెంకటరమణ పూర్ణిమ సభ్యులు జాజ కళావతి హైమావతి సరోజిని రమణ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సంక్షేమం పట్టని బిజెపి -కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయకండి

### గోండ్వాన దండాకారణ్య పార్టీ ప్రచార కార్యదర్శి చింత అరుణ



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 3 /అక్షరం న్యూస్ :**

భద్రాచలం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజా సంక్షేమ%శీ%-సమస్య ల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ బీజేపీ పార్టీలను ఓడించాలి అని జీడీపి ప్రచారం కార్యదర్శి చింత అరుణ అన్నారు. భద్రాచలం వచ్చే భక్తులు కు పార్కింగ్ లేక పోయిన పార్కింగ్ ఫీజు వసూలు చేయడం దుర్మార్గం కాదా అన్నారు. కేంద్రం' ప్రసాదం'నిధులు ఎక్కడ అని ప్రశ్నించ్చారు. భద్రాచలం గ్రామ పంచాయతీ లో సెంట్రల్ లైటింగ్, కరకట్ట ఎత్తు పెంచుటకు, డంపింగ్ యార్డ్ కొరకు భూమి కొనుగోలు నిధుల కేటాయించి, గ్రంధాలయం లో ఉచిత కోచింగ్ యువత కు ఎర్పాట్ల చేస్తామన్నారు. మంగళవారం నాడు సిపిఎం, జీడీపి బలపరిచిన బి ఆర్ స్ మిత్రపక్షల సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ 9వ వార్డు అభ్యర్థి మిడియం నాగమణి, 10వ వార్డు అభ్యర్థి గుండు ప్రదీప్, 11వ వార్డు అభ్యర్థి మానే లావణ్య, 12వ వార్డు అభ్యర్థి కోర్స చినబాబు ఎన్నికల ప్రచారం భూపతిరావు కాలనీ, అశోక్ నగర్, రెవిన్యూ కాలనీ, అయ్యప్ప కాలనీ, యూ బి రోడ్, చర్ల రోడ్ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించడం జరిగింది.

## వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం

**కరీంనగర్/వీణవంక/డిసెంబర్ 03/అక్షర న్యూస్:**

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వీణవంక మండలం బేతికల్ గ్రామంలో వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని వృద్ధులకు,గ్రామ ప్రజలు కు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో విహెచ్ పీఎస్ మండల కో ఇంచార్జ్ కోరుకంటి రాజు, గ్రామ అధ్యక్షులు చోప్పరి తిరుపతి, చల్లూరి శ్రీనివాస్, బాలసాని దేవరాజు,ఇజ్జిగిరి మమత, కత్తెర్ల అశోక్,బైకని కుమార్,మాదగాని రాజేందర్,గోట్టె బాబు తదితరులు పాల్గొన్నారు.



# భవిత సెంటర్ కు దివ్యాంగ విద్యార్థులు రెగ్యులర్ గా హాజరు కావాలి





**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**భవిత సెంటర్ లో విద్యార్థుల సంఖ్య పెంచాలి**

**నూతన భవిత సెంటర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్-03 అక్షరం న్యూస్**

భవిత సెంటర్ కు దివ్యాంగ విద్యార్థులు రెగ్యులర్ గా హాజరు కావాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల ఆవరణలో నిర్మించిన నూతన భవిత కేంద్రాన్ని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ప్రారంభించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి భవిత సెంటర్ లో రిజిస్టరైన విద్యార్థులు తప్పనిసరిగా సోమవారం నుంచి శుక్రవారం వరకు భవిత సెంటర్ కు రావాలని, వారం రోజులలో రెండు సార్లు విద్యార్థులకు ఫిజియోథెరపీ చేయడం జరుగుతుందని, భవిత సెంటర్ లో దివ్యాంగ విద్యార్థుల సంఖ్య పెంచాలని కలెక్టర్ సూచించారు.

భవిత సెంటర్ లో చదివే దివ్యాంగ విద్యార్థులకు ప్రతి సంవత్సరం ప్రభుత్వం 5 వేల రూపాయల స్కాలర్ షిప్ అందించడం జరుగుతుందని, దీనిని ప్రతి ఒక్క దివ్యాంగ విద్యార్థులకు అందేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ , జిల్లా విద్యాశాఖ అధికారి శారద, ఎం.ఈ.ఓ సురేందర్ కుమార్ , ఎస్.ఓ కవిత, ఐ.ఆర్.పి లు సంధ్యా రాణి, రజిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ లో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్...

- వరుస చేరికలతో సమరోత్సహంలో కాంగ్రెస్ పార్టీ క్యాడర్.
- ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ దే గెలుపు..
- ప్రణవ్ నాయకత్వాన్ని బలపరుస్తూ నియోజకవర్గవ్యాప్తంగా భారీగా చేరికలు.
- రాజపల్లి బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ లో చేరిక.



**కరీంనగర్/హుజురాబాద్/డిసెంబర్ 03/అక్షరం న్యూస్:**

స్థానిక పోరులో కాంగ్రెస్ పార్టీ మరింత దూకుడు పెంచింది.ఓ వైపు అభివృద్ధి కొనసాగిస్తూనే మరోవైపు రాజకీయంగా హుజురాబాద్ గడ్డపై కంచుకోటాను ఏర్పరుచుకుంటుంది.తాజాగా బుధవారం రోజున హుజూరాబాద్ మండలం రాజపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ నోముల నాగరాజు,శ్రీనివాస్ యాదవ్,రమేష్ యాదవ్ లు బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో విజయ దంఖా మోగిస్తుందని,ప్రతిపక్ష పార్టీలకు అభివృద్ధి గురించి చెప్పే అవకాశం లేక సోషల్ మీడియాలో అబద్ధాల పోస్టులు పెడుతున్నారని,కానీ వాటిని ప్రజలు నమ్మడం లేదని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,అలుమల్ల సురేందర్ రెడ్డి,సురేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జన్యుపరమైన వ్యాధుల వివరాలను ఐ.హెచ్.ఐపీ పోర్టల్ నందు నమోదు చేయాలీ

**ప్రైవేటు ఆరోగ్య సంస్థలు ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలి డీఎం.హెచ్.ఓ డా.తుకారాం రాథోడ్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్ 03/ అక్షరం న్యూస్:**

ప్రైవేటు ఆసుపత్రులు , మరియు డయాగ్నొస్టిక్ సెంటర్లు ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలనీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.తుకారాం రాథోడ్ సూచించారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోనీ సమావేశ హాల్లో ప్రైవేటు ఆసుపత్రులు మరియు డయాగ్నస్టిక్ సెంటర్ల వైద్య సిబ్బందికి ఐ. హెచ్. ఐపీ పోర్టల్ వినియోగంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ... రోగులకు పరీక్షలో భాగంగా జన్యుపరమైన 33 వ్యాధుల వివరాలను ప్రతిరోజూ ఐ.హెచ్. ఐపీ పోర్టల్లో కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. అన్ని ప్రైవేటు ఆరోగ్య సంస్థలు ఈ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలనీ ఆదేశించారు. అలాగే క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్, పిసి.పిఎన్. డిటి యాక్ట్, ఏం.టి.పి యాక్ట్ అమలు విధానాలపై పలు సూచనలు చేసారు. జిల్లాలో సిజేరియన్ శస్త్రచికిత్సల శాతం తగ్గించేందుకు చర్యలను తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ



కార్యక్రమంలో డిప్యూటీ డిఎం.హెచ్.ఓ డాక్టర్ జయలక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పుల్లారెడ్డి, ఎపిడమాలజిస్ట్ ఇమ్మాన్యుయేల్, శ్రీను, ఏ.ఎం.ఓ కుమారస్వామి, మరియు వివిధ ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్ల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ పర్యటన సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ దళితబంధు సాధన సమితి సభ్యులు ముందస్తు అరెస్ట్.




**కరీంనగర్/జమ్మికుంట/డిసెంబర్ 03/అక్షరం న్యూస్:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ పర్యటన సందర్భంగా దళిత బంధు సాధన సమితి సభ్యులు అయినా నియోజకవర్గ ఇన్చార్జ్ కొలుగూరి సురేష్, కొలుగూరి నరేష్, కోడెపాక రక్షిత్, ఆకినపల్లి ఆకాష్, లను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా అరెస్టు అయిన దళిత బంధు సాధన సమితి నియోజకవర్గ ఇన్చార్జ్ కొలుగూరి సురేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో దళిత బంధు గ్రౌండింగ్ ప్రక్రియ ఎదవిధిగా కొనసాగుతుందని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలాంటి కార్యక్రమాలు చేయడం లేదని అయినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని మమ్ములను అరెస్టు చేస్తూ ఇబ్బందులకు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం దళిత బంధు సాధన సమితి సభ్యులను ఈ విధంగా ఇబ్బందులకు గురి చేస్తే ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగిస్తామని వారు అన్నారు.

# "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" తో సైబర్ నేరాల నియంత్రణ.

**జిల్లా పోలీస్ కార్యాలయంలో "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పోస్టర్ల ఆవిష్కరణ. అవగాహనా కార్యక్రమాల ద్వారా ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా చేయడమే పోలీసుల ప్రధాన లక్ష్యం : ఎస్పీ రోహిత్ రాజు.**

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 3 /అక్షరం న్యూస్ -**

జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో సైబర్ నేరాల నివారణపై అవగాహన పెంచేందుకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు, జిల్లా పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పేరుతో 42 రోజులపాటు ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు,ఇతర పోలీస్ అధికారుల సమక్షంలో సైబర్ నేరాల నివారణ కొరకు రూపొందించిన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పోస్టర్లను జిల్లా ఎస్పీ విడుదల చేశారు.06 వారాల పాటు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే సైబర్ నేరాల నివారణ అవగాహన కార్యక్రమాల్లో జిల్లాలోని పోలీస్ స్టేషన్ల అధికారులు, సీఐలు, డీఎస్పీలు "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో సైబర్ నేరాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పిస్తారని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీ అశోక్, సిఐ జితేందర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ సీహెచ్.శ్రీనివాస్, ఇ.శ్రీనివాస్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఎస్సైలు రాజమౌళి, శ్రీను లు పాల్గొన్నారు.



# రాగినేడు శ్రీ నాగలింగేశ్వర ఆలయంలో భక్తిశ్రద్ధలతో విష్ణు పారాయణం



**పెద్దపెల్లి మండలం రూరల్ డిసెంబర్ 3 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో వెలసిన శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయం హరినామ స్మరణతో పులకించింది. పెద్దపల్లి పట్టణానికి చెందిన మహిళా భక్తులు ఆలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సామూహిక విష్ణు పారాయణం నిర్వహించారు.

?ఈ సందర్భంగా మహిళలు శ్రీ మహావిష్ణువును స్తుతిస్తూ విష్ణు సహస్రనామ పారాయణం, ప్రత్యేక స్తోత్ర పఠనం చేశారు. లోక కల్యాణం కోసం, సకల జనుల శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ పారాయణం చేపట్టినట్లు భక్తులు తెలిపారు?విష్ణు నామ పఠనంతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అంతకుముందు ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణానికి చెందిన పలువురు మహిళా భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనితీరులో ప్రతిభ %-% డిసెంబర్ నెల "స్టార్ పెర్ఫార్మర్"గా స్టాఫ్ నర్స్ విజ్జు భాయ్ ఎంపిక

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎన్. టి. పి. సి. " విద్యార్థుల సృజనాత్మక సైన్స్ ఆవిష్కరణలు అద్భుతం .

**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

రెండవ రోజు సైన్స్ ఫెయిర్ లో బాగంగా స్థానిక ఎన్. టి. పి. సి.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో " జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లోని వివిధ సైన్స్ ఆవిష్కరణలను న్యాయ నిర్ణేతలు ప్రతి విద్యార్థియొక్క ప్రయోగాలను, వివిధ ప్రశ్నలు, థీమ్, ఉపయోగాలు , తదితర అంశాలపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు . న్యాయ నిర్ణేతలు మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకత, సైన్స్ ఆవిష్కరణలు బాగున్నాయని తెలిపారు. డి . సి.ఇ.బి. సెక్రటరీ వి. హనుమంతు, లతో పాటు రామగుండం మండల విద్యాధికారీ మల్లేశం, ముత్తారం, పాలకుర్తి, పెద్దపల్లి మండలాల ఎం . ఇ.ఓ. లు హరిప్రసాద్, విమల, సురేంద్ర కుమార్, హెచ్.ఎం. లు స్వర్ణలత, ఆగయ్య, ఓదెలు , మల్లారెడ్డి, పాల్గొన్నారు. రెండవ రోజు ప్రదర్శించిన వివిధ సైన్స్ ఆవిష్కరణలు, ప్రయోగాలను వివిధ పాఠశాల విద్యార్థులు దాదాపు రెండు వేల మంది ప్రదర్శనలను తిలకించి సంతోషం వ్యక్త%శీ% చేశారు. విజేతలకు గురువారం రోజున బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు డి . సి.ఇ.బి. సెక్రటరీ వి. హనుమంతు తెలియజేశారు. ఈ సైన్స్ ఫెయిర్ ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుమ్మరికుంట, ఎన్.టి.పి. సి. విశ్వభారతి, లిటిల్ సిటిజన్, సింగరేణి హైస్కూల్ పాఠశాలల విద్యార్థులు దాదాపు రెండు వేల మంది విద్యార్థులు ప్రదర్శనలను తిలకించి సంతోషం వ్యక్తంచేశారు.



# రుద్రంపూర్ ఆర్ సి ఓ ఏ క్లబ్ నందు కొత్తగూడెం ఏరియా జిఎం శాలెం రాజు ఆధ్వర్యంలో దివ్యాంగులకు క్రీడా పోటీలు

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 3 /అక్షరం న్యూస్ -**



బుధవారం ఉదయం డిసెంబర్ 3 ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రుద్రంపూర్ ఆర్ సి ఓ ఏ క్లబ్ నందు దివ్యాంగులకు జిఎం శాలెం రాజు ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గుర్తింపు సంఘం ఏఐటియుసి సహాయ కార్యదర్శి జె.గట్టయ్య మాట్లాడుతూ దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించాలి విద్య, ఉద్యోగం, క్రీడలు, మరియు ఇతర సామాజిక కార్యకలాపాలలో దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యం అని అన్నారు, అదేవిధంగా దివ్యాంగుల పట్ల ఉన్న అపోహలను, భయాలను తొలగించి, వారిని సమాజంలో ఒక భాగంగా అంగీకరించేలా ప్రజలలో అవగాహన పెంచాలి,మరియు దివ్యాంగులు తమకున్న పరిమితులను అధిగమించి, ఎన్నో విజయాలు సాధించగలరని,వారికి ఆత్మవిశ్వాసం కల్పించి, ప్రోత్సహించాలి. ఈ కార్యక్రమం లో కార్పొరేట్ జిఎం పర్సనల్ కిరణ్ కుమార్,సేవ కమిటీ అధ్యక్షురాలు మధురవాణి,తాతిదారులు పాల్గొన్నారు.

# అభ్యంతరాల పరిష్కారం తర్వాతే బైపాస్ రోడ్డు భూ సేకరణ.

**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్-03 అక్షరం న్యూస్**

అభ్యంతరాల పరిష్కారం తర్వాతే బైపాస్ రోడ్డు భూ సేకరణ జరుగుతుందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.బుధవారం పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ నిమిత్తం చేపట్టిన ఎంజాయ్మెంట్ సర్వే ప్రక్రియను లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పరిశీలించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం బైపాస్ రోడ్డు మంజూరు చేసిందని, బైపాస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతుల అభ్యంతరాలను స్వీకరించి వాటిని పరిష్కరించిన తర్వాతే భూ సేకరణ జరుగుతుందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మెరుగైన పరిహారంతో రైతులను ఒప్పించిన తర్వాతే భూ సేకరణ జరుగుతుందని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ అండ్ బి భావ్ సింగ్, ఇన్చార్జి తహసిల్దార్ విజేందర్, సర్వేయర్ లు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పికె రామయ్య కాలనీ లో మడిపెల్లి మల్లేష్ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి సారథి కళాకారుల బృందంచే ఆటపాట

**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ పీకే రామయ్య కాలనీలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు మడిపెల్లి మల్లేష్ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి సారథి కళాకారుల బృందం సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై మరియు రేవంత్ రెడ్డి పాలనపై కళాకారులు పాటలతో డప్పు వాయిద్యాలతో డివిజన్ ప్రజలకు తెలిపారు. అనంతరం మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సారథి కళాకారుల బృందం నిర్వహించిన ఆటపాట కార్యక్రమం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన గురించి.మరియు ఆరు గ్యారెంటీల గురించి ఉచిత బస్సు,సన్న బియ్యం,ఉచిత కరెంటు, తెల్ల రేషన్ కార్డుల గురించి ఇంకా అనేక సంక్షేమ కార్యక్రమాల గురించి కళాకారులు ఆటపాట ద్వారా ప్రజలకు తెలియజేశారని మడిపెల్లి మల్లేష్ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను మా ఒకటోవ డివిజన్ ప్రజలకు గర్జన బృందం వారి పాటల ద్వారా ఆటల ద్వారా డప్పు వాయిద్యాలతో తెలియజేసినందుకు తెలంగాణ సంస్కృతి సారధి కళాకారులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మడిపెల్లి మల్లేష్ అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ సోషల్ మీడియా నాయకులు గుర్రాల మల్లేష్ యాదవ్,కొండ్ర వెంకన్న,దయా నర్సింగ్,దయా సుధాకర్ (గర్జన), జనగామ రాజనర్సు,ఈదునూరి పద్మ,సానగొండ రవి,జిన్నా రమా, మంతని స్పందన,శ్వేతా,ఉప్పు స్పందన,దారంగుల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు



## కుర్నా నాగేష్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 3/అక్షరం న్యూస్ :-
కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం స్టేషన్ కి చెందిన కుర్నా నాగేష్ గారు ( రమేష్ ఫోటో స్టూడియో ) బుధవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందిగా వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు.వారితోపాటు మండల కాంగ్రెస్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి మహమ్మద్ తాజోద్దీన్, మాజీ ఉపసర్పంచ్ ఎండీ రఫీ,ముజ్జు షేక్,ఎండీ సమీర్,హరి కృష్ణ,బానోత్ అభిషేక్, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమాన్ని రగిలించిన శ్రీకాంత చారి



మహబూబాబాద్ /కేసముద్రం 3/అక్షరం న్యూస్ :-ు
ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తన ఆత్మ బలిదానంతో తెలంగాణ ఉద్యమాన్ని రగిలించిన తొలి అమరవీరుడు శ్రీకాంత్ చారి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు చాగంటి కిషన్ అన్నారు. బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో శ్రీకాంత చారి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చాగంటి కిషన్ మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు అవకాశాలను ఆంధ్ర పాలకులు తెలంగాణ ప్రజలకు దక్కకుండా చేస్తున్న నేపథ్యంలో ప్రత్యేక తెలంగాణ ద్వారా సమస్యలు పరిష్కరించబడతాయని ఉద్యమం లేచిన నేపథ్యంలో ఉద్యమాన్ని ఉవ్వెత్తిన లేపడానికి తన ప్రాణాలను బలిదానం చేసిన అమరవీరుడు శ్రీకాంత్ చారి అని కొనియాడారు. తన శరీరం మంటలతో దహనం అవుతున్న లెక్కచేయకుండా జై తెలంగాణ అంటూ నినదించిన వీరుడని అన్నారు. శ్రీకాంత్ చారి అమరత్వాన్ని తెలంగాణ ప్రజలు మర్చిపోరని అన్నారు. ఎన్నికల ముందు మేనిఫెస్టోలో రాష్ట్ర ప్రభుత్వం పొందుపరిచిన హామీలలో భాగమైన ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం,ఇళ్లను ఇస్తామని ఆమె ఇవ్వడం జరిగింది తక్షణమే ఇచ్చిన హామీని అమలు చేయాలని అన్నారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి పెన్షన్ సౌకర్యం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు దశ్రు నాయక్,మంద భాస్కర్, శివారపు శ్రీధర్ సోమారపు వెంకటయ్య,కళ్ళెం శ్రీనివాస్, వాంకుడోత్ సూర్య, నర్సిరెడ్డి, రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీమిండియా టీ20 జెర్సీ ఆవిష్కరణ



అప్‌కమింగ్ ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా ధరించే జెర్సీని మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఆవిష్కరించాడు. బుధవారం సౌతాఫ్రికాతో రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో వన్డే విరామ సమయంలో ఈ జెర్సీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితుడైన రోహిత్.. ముఖ్య అతిథిగా హాజరై భారత జెర్సీని ఆవిష్కరించాడు.రోహిత్ శర్మతో పాటు టీమిండియా టీ20 ప్లేయర్ తిలక్ వర్మ కూడా ఈ కార్యక్రమంలో భాగమయ్యాడు. బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియాతో పాటు టీమిండియా జెర్సీ స్పాన్సర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ మ్యాచ్‌లో భారత బ్యాటింగ్ ముగియగానే భారీ సైజ్ టీ20 ప్రపంచకప్ జెర్సీని మైదానంలో ప్రదర్శించారు. అనంతరం తిలక్ వర్మతో కలిసి రోహిత్ శర్మ ఈ జెర్సీలను బ్రాడ్‌కాస్టర్స్‌తో పాటు మీడియాకు చూపించాడు. నీలిరంగులో ఉన్న ఈ జెర్సీ.. రెండు వైపులా వైబ్రెంట్ ఆరెంజ్ ప్యానెల్స్ ఉన్నాయి. జెర్సీపై వర్టికల్ బ్లూ స్ట్రైప్స్ ఉన్నాయి. ఈ సందర్భంగా రోహిత్ శర్మ మాట్లాడుతూ.. టీమిండియా రెండో టీ20 ప్రపంచకప్ గెలుచుకునేందుకు 15 ఏళ్ల నిరీక్షించాల్సి వచ్చిందని చెప్పాడు.'ఇది సుదీర్ఘ ప్రయాణం. మేం 2007లో మా తొలి ప్రపంచకప్‌ను గెలిచాం. ఆ తర్వాత మరో ప్రపంచకప్ గెలవడానికి 15 ఏళ్ల కంటే ఎక్కువ కాలం వేచి ఉండాల్సి వచ్చింది. ఎన్నో ఒడిదుడుకులతో ఈ ప్రయాణం సాగింది. కానీ మళ్లీ ట్రోఫీని ఎత్తడం గొప్ప అనుభూతిని ఇచ్చింది. ఇప్పుడు భారత్‌లో ప్రపంచకప్ జరుగుతుండటం ఉత్సాహపరిచే విషయం. భారత జట్టుకు నా మద్దతు శుభాకాంక్షలు ఎప్పుడూ ఉంటాయి. జట్టులోని ప్రతీ ఒక్కరు విజయం కోసం కృషి చేస్తారని భావిస్తున్నా.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

## ఓటు అనేది కాగితపు ముక్క కాదు

# అది గ్రామ భవిష్యత్తు కై నాటే మొక్క

- తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్( టి పి టి ఎఫ్ ) కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ఉద్ఘాటన
- అభివృద్ధి చేయకపోవడం నాయకుల తప్పు కాదు.. అలాంటి వారిని ఎన్నుకున్న ప్రజలదే తప్పు
- ప్రజలు స్వార్థాన్ని, అమాయకత్వాన్ని వీడి చైతన్యంతో ఆలోచించాలి
- దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు, గ్రామ అభివృద్ధే దేశ అభివృద్ధి " అనే గాంధీజీ నానుడిని మరవద్దు
- మద్యం,మాంసం,డబ్బు అనే ప్రలోభాలకు ఆశపడితే... ప్రజలు ప్రశ్నించే హక్కును కోల్పోతారు.
- ప్రజలు స్వార్ధంగా ఆలోచించి మోసపోయినంతకాలం-నాయకులు మోసం చేస్తూనే ఉంటారు
- 78 సంవత్సరాల స్వతంత్ర భరతావనిలో జరిగిన గ్రామాల అభివృద్ధి అంతంత మాత్రమే




మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 3/అక్షరం న్యూస్ :-గ్రామపంచాయతీ ఎన్నికలు దగ్గరపడుతున్న ఈ సమయంలో,ప్రతి ఓటరు తన చేతిలో ఉన్న ఓటు శక్తిని గుర్తించాలని, నిజాయితీగా గ్రామాన్ని అభివృద్ధి చేసే సమర్ధత గల నాయకునికి మాత్రమే ఓటు వేసి గెలిపించుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపునిచ్చారు.స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిపిటిఎఫ్ అధ్యక్షులు సురేందర్ మీడియాతో మాట్లాడుతూ ఓటు అంటే ఒక కాగితపు ముక్క కాదని,అది

మన గ్రామ భవిష్యత్తు కై నాటే మొక్క అని,మన అభివృద్ధి దశను నిర్ణయించే శక్తి అని , ఓటు అనేది అమ్ముకునే వస్తువు కాదు- అది మన భవిష్యత్తు కు దిక్సూచి " అని అన్నారు.ఎన్నికల సమయంలో కొందరు వ్యక్తులు మద్యం, మాంసం, డబ్బులతో ప్రలోభపెట్టి ఓటర్లను తమ దారిలో నడిపించు కోవాలని చూస్తారని వాళ్ళ ఉచ్చులో పడొద్దని సూచించారు.వారిచ్చే మద్యం, మాంసం తింటే ఏమి మారుతుంది?వాళ్ళు ఇచ్చే డబ్బులతోనే మన సమస్యలన్నీ తీరిపోతాయా? అని తమకు తామే ప్రశ్నించుకుంటే అర్ధమవుతుందని, మన గ్రామ భవిష్యత్తు మన కళ్ళ ముందు సాకారం అవుతుందని అన్నారు. ఒకవేళ వాళ్ళ ప్రలోభాలకు తలొగ్గి వారికి ఓటేస్తే, ఆ పొరపాటు ఓటు మన గ్రామాన్ని ఐదు సంవత్సరాలు వెనక్కి నెట్టి వేస్తుందని వివరించారు. ఉచితాలకు, తన స్వల్ప కాల ఆనందాలకు అలవాటు పడటం వల్లనే 78 సంవత్సరాల స్వతంత్ర భరతావనిలో జరిగిన గ్రామాల అభివృద్ధి అంతంత మాత్రమేనని దీనికి ప్రజలే పూర్తి బాధ్యత వహించాలని అన్నారు.మన గ్రామం అభివృద్ధి చెందాలన్నా, రోడ్లు, లైట్లు, తాగునీటి సమస్యలు తీరాలన్నా, యువతకు అవకాశాలు రావాలన్న, గుడి, బడి సక్రమంగా నడవాలన్నా బాధ్యతగల, సేవాభావం గల, గ్రామాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాలన్న ఆలోచన గల నాయకుడిని ఎన్నుకోవాలని హితువు పలికారు. ప్రతి ఓటరు ఆలోచించి బాధ్యతతో ఓటు వేస్తే గ్రామాలన్నీ అభివృద్ధి పథం వైపు దూసుకెళ్తాయని వివరించారు. "గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందినట్లు " అన్న గాంధీజీ నానుడి నిజమవుతుందని అన్నారు.

## సెప్టిక్ ట్యాంక్ వాహనాలు లైసెన్స్ కలిగి ఉండాలి

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ఇళ్ళల్లో ఉన్న సెప్టిక్ ట్యాంకు నుండి మల వ్యర్ధాలను తరలించే వాహనాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటించి లైసెన్స్ పొందాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో కోరారు.సెప్టిక్ ట్యాంకు నుండి మల వ్యర్ధాలను సేకరించడం , రవాణా చేయడం, రీ సైకిలింగ్ చేయడంపై కేంద్ర గృహ నిర్మాణ , పట్టణాభివృద్ధి శాఖ రూపొందించిన ప్రామాణిక విధానం - 2018 ప్రకారం సదరు వాహన ఆపరేటర్లకు నగర పాలక సంస్థ లైసెన్స్ జారీ చేస్తుందని అన్నారు. లైసెన్స్ ఫారాలు నగర పాలక సంస్థ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. మల వ్యర్ధాలను తరలించే వాహనాల నిర్వాహకులు నగర పాలక సంస్థ కార్యాలయంలో సంప్రదించి ధరఖాస్తు ఫారం పూరించి నిర్ణీత రుసు%శీ% చెల్లించి లైసెన్స్ కొరకు ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. వాహన డాక్యుమెంట్లు తదితర పూర్తి వివరాలు పరిశీలించిన మీదట లైసెన్స్ జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.వాహనం ద్వారా సేకరించిన మల వ్యర్ధాలను డీ స్లడ్జింగ్ ఆపరేటర్లు ఎక్కడా పార వేయకుండా మల్కాపూర్ శివారులో ఉన్న ఎఫ్ ఎస్ టి పి కి మాత్రమే తరలించాలని తెలిపారు.నగర ప్రజలు కూడా లైసెన్స్ డీ స్లడ్జింగ్ ఆపరేటర్ల సేవలు మాత్రమే ఉపయోగించుకోవాలని అన్నారు. సెప్టిక్ ట్యాంకు వ్యర్ధాలను తరలించే సేవల కొరకు ప్రజలు 14420 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

## రామగుండం నగరపాలక కాంట్రాక్టర్లతో కమిషనర్ సమీక్ష సమావేశం .. నోటీసులు నిర్లక్ష్యం చేస్తే బ్లాక్ లిస్ట్ తప్పదు



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్
అభివృద్ధి పనులు వేగంగా , నాణ్యతతో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశించారు. ఈ మేరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం అభివృద్ధి పనుల పురోగతిపై కాంట్రాక్టర్ లతో సమీక్షా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ టెండర్ పొందిన పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. పనులు చేయడంలో ఇబ్బందులు ఎదురవుతే అనవసర కాలయాపన చేయకుండా సత్వర పరిష్కారం కొరకు తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. సకాలంలో పనులు ప్రారంభించని పక్షంలో సదరు కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. నగర పాలక సంస్థ జారీ చేసే నోటీసులను నిర్లక్ష్యం చేస్తే బ్లాక్ లిస్ట్ లో పెట్టడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , పలువురు మున్సిపల్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## రామగిరి మండలంలో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులు వీరే

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 03 అక్షరం న్యూస్:
రామగిరి మండలంలో బీఆర్ఎస్ పార్టీ మంథని ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శెంకేషి రవిందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేని కుమార్ యాదవ్‌లు తెలిపారు. నాగేపల్లి - కొండవేన దివ్య సుధాకర్, పన్నూర్ - అల్లం పద్మ తిరుపతి, రత్నాపూర్ - పల్లె ప్రతిమ పీవీరావు, బేగంపేట్ - మంథని చంటి, నవాబ్‌పేట్ - గాజుల స్వరూప, లద్నాపూర్ - మేడగోని రాజన్న, ఆదివారంపేట - కాంపెల్లి మధు, లొంక కేసారం - ఎండీ. తస్లీం, జల్లారం - జూల రాజేశ్వరి రాములు (రాజారామ్ ), ముస్త్యాల - సుంకరి మహేందర్, సుందిళ్ల - గర్రెపల్లి సదానందంలను ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా ఎంపికయ్యారు.



హిందూ దేవుళ్ల పై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం సాయంత్రం భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సీఎం చిత్రపటాన్ని కాల్చి నిరసన వ్యక్తం చేశారు. బిజెపి జెండాలతో గోదావరిఖని చౌరస్తా చేరుకున్న నాయకులు సీఎం చిత్రపటాన్ని అగ్గిపెట్టతో వెలిగిస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్ కుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళపై చేసిన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని, హిందూ సమాజం జాగృతం కావాల్సిన అవసరం ఉందనికాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేక పార్టీ అని మరోసారి రుజువు చేసుకుందని, హిందువులందరూ ఐక్యమత్యంగా భవిష్యత్తులో కాంగ్రెస్ను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రామగుండం అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ కుమార్, సీనియర్ నాయకులు సులువ లక్ష్మీ నరసయ్య, బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ మాదర బోయిన రాకేష్, మడికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షులు ఐత పవన్, జనగామ శివరామకృష్ణ, ఆకాష్ గౌడ్, చెన్నూరి రమేష్, పల్లె వంశీ, పూసాల కృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళల రక్షణ, భద్రత కోసం మఫ్టి లో షి టీమ్స్ నిఘా

- **సోషల్ మీడియా మద్యమాల పట్ల జాగ్రత్తగా ఉండాలి: పోలీస్ అంబర్ కిషోర్ ఝాలి**



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మహిళలు, యువతుల రక్షణ కోసమే షీటీం ఉందని, మహిళల రక్షణ, భద్రత పోలీసు బాధ్యత లో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో షీ టీమ్స్‌స్కూల్, కళాశాలలు, ఆఫీస్ లు ముగిసే సమయానికి స్కూల్స్, కళాశాల, బస్టాండ్ ప్రధాన కూడళ్ళ వద్ద ఎక్కువగా బాలికలు, మహిళలు ప్రయాణాలు చేసే సమయంలో వారిని ఏవైనా ఇబ్బందులు పెడుతున్నారా అని క్షేత్ర స్థాయిలో ప్రజల మధ్య సాధారణ జనాల వలె మఫ్టీ లో ఉంటూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. మహిళల రక్షణ కోసమే షీటీం పని చేస్తుందని, కమిషనరేట్ పరిధిలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో కేసు, గుడచ్, బ్యాడ్ టచ్, ఆత్మహత్యలు, డ్రగ్స్, బాల్య వివాహాలు, మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. సమస్య వచ్చినప్పుడు 100కు డయల్ చేస్తే తక్షణమే స్పందిస్తామన్నారు. టీ సేఫ్ యాప్, మహిళల భద్రత, రక్షణ చర్యలు, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాల ద్వారా చైతన్య వ ర ం ు న ్త ు న్నా మ ు ని వివరించారు. షీ టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫి ర్యా ద ు ల ు తీసుకుంటారని, లేదా ఆన్లైన్ క్యూఆర్ కోడ్, వాట్సాప్ ద్వారా క ే ా డ ా స్వీకరిస్తామన్నారు. ఎ వ ే ం ు ఎ ా వేధింపులు, అసభ్య ప్రవర్తన, మాట్లాడడం వంటి సమస్యలు ఎదురైతే వెంటనే ధైర్యంగా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. బాలికలు, మహిళలు ఎక్కడ ఉన్నా భద్రతగా ఉండటం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత. పోలీసు శాఖ మీకు అండగా ఉంటుంది. మీ భద్రత కోసం 24 గంటలు సిద్ధంగా ఉన్నాం, తప్పు చేస్తున్న వారి మీద చర్య తీసుకోవడానికి మీ సమాచారమే వారిపై చట్ట పరమైన చర్యలకు ఆధారం అన్నారు. మహిళలు అత్యవసర పరిస్థితులలో లిరామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700, పెద్దపల్లి జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 మంచిర్యాల జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 కి కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కులి కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సీపీ గారు సూచించారు.నవంబర్2025 నెలలో రామగుండం కమిషనరేట్ షీ టీమ్స్ వద్ద మొత్తం పిటిషన్లు 68మొత్తం 68 పిటిషన్లలో 15 పిటిషన్లు రామగుండం షీ టీం వాట్సాప్ నంబర్ ద్వారా మరియు ప్రత్యక్షంగా షీ టీమ్స్ రామగుండం (పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలు) కార్యాలయాలకు ఇవ్వబడినవి. 53 %-% రెడ్ హ్యాండెడ్ పిటిషన్ బఈ 15 పిటిషన్లలో %ఫీ×= -% 04, పెట్టీకేసులు %-% 04, కౌన్సిలింగ్ నిర్వహణ %-% 02, హెచ్చరించి వదిలివేసినవి 05 షీ టీమ్స్ పెద్దపల్లి %డ% మంచిర్యాల జిల్లాల్లో పబ్లిక్ ఉండే ప్రాంతాలు, పార్కులు, షాపింగ్ మాల్ ప్రాంతాల్లో డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించి మొత్తం 60 మంది ఆఖతాయి లను పట్టుకుని పెట్టీకేసులు నమోదు చేసి, తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ చేసి హెచ్చరించడం జరిగింది.

మొత్తం 53 రెడ్ హ్యాండెడ్ కేసుల్లోపెట్టీకేసులు %-% 05, కౌన్సిలింగ్ %-% 26, హెచ్చరించి వదిలివేయడం 22నవంబర్2025 లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలులిపెద్దపల్లి జిల్లా - 29,మంచిర్యాల జిల్లా %- 34 మొత్తం %- 63నవంబర్2025 లో సందర్శించిన హాట్ స్పాట్స్‌పెద్దపల్లి జిల్లా - 117,మంచిర్యాల జిల్లా - 115మొత్తం - 232 .

## ఎన్‌టీపీసీ రామగుండం తెలంగాణలో ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం





జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్‌టీపీసీ రామగుండం%-%తెలంగాణలో మానవ వనరుల విభాగం (సంక్షేమ శాఖ) ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని బుధవారం జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరం లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చందన్ కుమార్ సమంత, ముఖ్య కార్యనిర్వాహక అధికారి (సంశోధన-సాంకేతికత)ను ఆత్మీయంగా స్వాగతించారు. అనంతరం దీపప్రజ్వలన, ఎన్‌టీపీసీ గీతం ఆలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది. వేడుకలో భాగంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి ఆనందాన్ని పంచుకున్నారు. ఉద్యోగులు, పాల్గొనేవారు తమను పరిచయం చేసుకుంటూ ఆత్మవిశ్వాసం పెంపొందించే చర్చలు, కార్యక్రమాల్లో పాల్గొన్నారు.పాల్గొన్న వారికి ప్రోత్సాహక పురస్కారాలు కూడా అందించారు.ఈ సందర్భంగా శ్రీ మనీష్ అగర్వాల్, కార్యనిర్వాహక అధికారి (ఆపరేషన్%-%నిర్వహణ)%-%రామగుండం, శ్రీ ముకుల్ రాయ్, కార్యనిర్వాహక అధికారి (ఆపరేషన్%-%నిర్వహణ)%-%తెలంగాణ మాట్లాడి వికలాంగులతో కూడిన సిబ్బందికి సంస్థ అందిస్తున్న సౌకర్యాలు, సహకారం, వారి ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చే చర్యలను వివరించారు.



## గోదావరిఖనిలో సింగరేణి ఫారెస్ట్ అసోసియేషన్ కొత్త కమిటీ ఎన్నిక



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : సింగరేణి ఫారెస్ట్ కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సింగరేణి ఫారెస్ట్ డెవలప్మెంట్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ (రిజి. నం. 762/2025) యొక్క మొదటి జనరల్ బాడీ సమావేశం బుధవారం గోదావరిఖనిలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్‌లో జరిగింది.సమావేశంలో రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్‌ను అసోసియేషన్ గౌరవాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా సుంకర విజయకుమార్, ప్రధాన కార్యదర్శిగా సాదినేని సదానందం ఎన్నుకోబడ్డారు. ఉపాధ్యక్షులుగా మారుతి శ్రీనివాసరావు, గుడి నారాయణరెడ్డి, అన్నం రమేష్ బాధ్యతలు స్వీకరించారు.కోశాధికారిగా పిట్టల శివకృష్ణ, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్కే జాన్ ఖాన్ ఎంపికయ్యారు.సెక్రటరీలుగా ఏ. ప్రభాకర్ రెడ్డి, ఎం. శ్రీనివాస్, వి. రమేశ్‌రావు, జాయింట్ సెక్రటరీలుగా వి. అంజయ్య, కలాధర్ రెడ్డి, ఎం. సుధాకర్, ఎస్. రాజయ్యను ఎన్నుకున్నారు.అసోసియేషన్ గౌరవ సలహాదారుగా వంగ వీరస్వామి బాధ్యతలు స్వీకరించారు.సింగరేణి ప్రాంతంలోని అన్ని ఏరియాల నుండి భారీ సంఖ్యలో ఫారెస్ట్ కాంట్రాక్టర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## సైబర్ నేరాల నియంత్రణకు “ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్”

- ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా రక్షించడమే పోలీసుల ప్రధాన లక్ష్యం జిల్లా ఎస్పీ: రోహిత్ రాజు
- జిల్లా పోలీస్ కార్యాలయంలో “ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్” పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్ 03/ అక్షరం న్యూస్: ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా రక్షించడమే పోలీసుల ప్రధాన లక్ష్యం అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో సైబర్ నేరాల నివారణపై అవగాహన పెంచేందుకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు మరియు జిల్లా పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో “ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్” పేరుతో 42 రోజులపాటు ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు, ఇతర పోలీస్ అధికారుల సమక్షంలో సైబర్ నేరాల నివారణ కొరకు రూపొందించిన “ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్” పోస్టర్లను జిల్లా ఎస్పీ విడుదల చేశారు. ఆరు వారాల పాటు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే సైబర్ నేరాల నివారణ అవగాహన కార్యక్రమాల్లో జిల్లాలోని పోలీస్ స్టేషన్ల అధికారులు, సీఐలు, డీఎస్పీలు “ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్” పేరుతో సైబర్ నేరాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీ అశోక్, సిఐ జితేందర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ సీహెచ్. శ్రీనివాస్, ఈ.శ్రీనివాస్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఎస్సైలు రాజమౌళి, శ్రీను లు పాల్గొన్నారు.



## దివ్యాంగులు కూడా స్వయంపాలక సంఘాలుగా ఏర్పడాలి



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

దివ్యాంగు లు వికలత్వ భావనతో ఉండరాదని ఆత్మస్థైర్యం, పట్టుదలతో ముందుకెళ్లాలని రామగుండం నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని మెప్మా ఆద్వర్యంలో బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం పొందడానికి మహిళా స్వశక్తి సంఘాల తరహాలో దివ్యా%శీ%గులు సంఘాలుగా ఏర్పడాలని అన్నారు. ఐదుగురు దివ్యా%శీ%గులు కలిసి ఒక స్వయం సహాయక సంఘం గా ఏర్పడాలని అన్నారు రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఈ తరహా 12 వికలాంగుల సంఘాలు చురుగ్గా పని చేస్తున్నాయని అన్నారు. పి ఎం స్వనిధి పథకం ద్వారా కూడా రుణం పొంది చిరు వ్యాపారాలు నిర్వహించుకునే అవకాశం ఉందని అన్నారు. దివ్యా%శీ%గులు సదరమ్ క్యాంపు కు హాజరై యు డి ఐ డి కార్డులు పొందాలని అన్నారు. ఈ ధృవీకరణ పత్రాలు పొందడంలో ఇబ్బందులు ఎదురయితే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సంధర్భంగా కేక్ కట్ చేసి అభినందనలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , సెక్రెటరీ ఉమా మహేశ్వర రావు, మెప్మా టి ఎం సి మౌనిక , కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు , వికలాంగుల సమాఖ్య ప్రతినిధులు సంతోష , ఉమ , సి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎఫ్ సి ఎల్ టౌన్‌షిప్ సెక్యూరిటీ గార్డులకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని ఏఎల్సి కి ఫిర్యాదు



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స ఫ్యాక్టరీ టౌన్‌షిప్‌లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులు గత మూడు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో బుధవారం ఎన్టిపిసి లోని కార్మిక శాఖ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయానికి ఫిర్యాదు దరఖాస్తు సమర్పించారు.ఆర్ ఎఫ్ సి ఎల్ సెక్యూరిటీ కాంట్రాక్ట్‌ను 16-03-2025 తేదీ నుంచి కొత్త కాంట్రాక్టర్‌కు అప్పగించారు. అయితే కాంట్రాక్టర్ నిర్వహణలో లోపాల కారణంగా యాజమాన్యం పలు అంశాలపై ఫైన్ విధించడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఏర్పడి గార్డులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితి వచ్చిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.మూడు నెలలుగా జీతాలు రాక కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయని, పిల్లల చదువు, వైద్య ఖర్చులు, రవాణా ఖర్చులు కూడా భరించడానికి వీలు లేకపోతుందని గార్డులు తెలిపారు. ఈ విషయం గురించి పలుమార్లు ఆర్ ఎఫ్ సి ఎల్ హెచ్‌ఆర్ అధికారులకు తెలియజేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.అదనంగాడ్యూటీ రిజిస్టర్, బయోమెట్రిక్ హాజరు, డ్యూటీ పాయింట్ల మార్పులు, డ్రెస్సింగ్ కాల్ వంటి అంశాలు అకస్మాత్తుగా మార్చడం వల్ల పని పరిస్థితులు మరింత కఠినంగా మారాయని తెలిపారు.ఈ సమస్యలకు పరిష్కారం కోసం తక్షణం చర్యలు తీసుకొని బకాయి వేతనాలు విడుదల చేయాలని, కాంట్రాక్టర్‌పై ఉన్న ఫైన్ కారణంగా తమ వేతనాలు ఆగకూడదని ఎన్. బాలకృష్ణ, బి. కార్తిక్, బాణాల రాజారాం, ఎం. ఎఫ్ అలీ సహా పలువురు సెక్యూరిటీ గార్డులు కోరారు.

# ఐఎండీబీ పాపులర్ నటులు, దర్శకుల జాబితా

### సైయారా నటులు, దర్శకుడికి తొలిస్థానం

### తెలుగు నుంచి చోటు దక్కించుకోని తెలుగు స్టార్స్

సినిమాలకు సంబంధించి రేటింగ్ పరంగా అత్యంత విశ్వసనీయత కలిగిన ఆన్‌లైన్ వేదికగా పేరున్న ఇంటర్నెట్ మూవీ డేటా బేస్ ఐఎండీబీ ప్రతి ఏడాది సినిమాలతో పాటు తారలకు సంబంధించి వివిధ కేటగిరీలలో ప్రేక్షకాదరణ పొందిన జాబితాను ప్రకటిస్తున్నది. తాజాగా ఈ ఏడాది పాపులర్‌గా నిలిచిన తారల జాబితాను విడుదల చేసింది. ఇందులో తెలుగు నుంచి ఒక్కరు కూడా చోటు దక్కించుకోక పోవడం విశేషం. సైయారా సినిమాతో సూపర్ హిట్ అందుకున్న బాలీవుడ్ యువ నటులు ఆహన్ పాండే, అనిత్ పడ్డా.. వరుసగా మొదటి రెండు స్థానాలను కైవసం చేసుకున్నారు. మోహిత్ సూరి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌ను అందుకుంది. ఇక కూలీ కామియోతో మెరిసిన ఆమిర్ ఖాన్ ఈ ఏడాది మోస్ట్ పాపులర్ తారల జాబితాలో మూడవ స్థానంలో నిలిచాడు. హోమ్ బౌండ్ సినిమాతో మెప్పించిన ఇషాన్ ఖట్టర్ నాలుగవ స్థానంలో నిలువగా.. బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సినిమాతో అలరించిన నటుడు లక్ష్య ఐదవ స్థానంలో దక్కించుకున్నాడు. రష్మిక మందన్నా ఆరో స్థానంలో నిలువగా.. లోక చిత్రంతో సూపర్ హిట్ అందుకున్న కళ్యాణి ప్రియదర్శన్ ఏడో స్థానం దక్కించుకుంది. ధడక్ సినిమాలో నటనకు గాను తృప్తి డిమ్రి ఎనిమిదో స్థానంలో నిలువగా.. రుక్మిణి వసంత్ 9వ స్థానం, రిషబ్ శెట్టి 10వ స్థానం దక్కించుకున్నారు






దర్శకుల జాబితాలో ఐఎండీబీ విడుదల చేసిన డేటా ప్రకారం ఈ ఏడాది మోస్ట్ పాపులర్ దర్శకులు ఎవరు అనేది చూసుకుంటే. సైయారాతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు మోహిత్ సూరి ఈ ఏడాది మోస్ట్ పాపులర్ దర్శకులలో అగ్ర స్థానంలో నిలిచాడు. బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్‌తో ఎంట్రీ ఇచ్చిన షారుఖ్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ ఈ ఏడాది రెండో స్థానంలో నిలిచాడు. కూలీ సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న లోకేష్ కనకరాజ్ మూడో స్థానంలో నిలువగా.. నిశాంచీతో హిట్ అందుకున్న అనురాగ్ కశ్యప్ నాలుగో స్థానంలో, ఎల్ 2 ఎంపురాన్ సినిమాతో హిట్ అందుకున్న పృథ్వీరాజ్ సుకుమారన్ ఐదో స్థానంలో నిలిచారు. ఆమిర్ ఖాన్‌తో సితారే జమీన్ పర్ లాంటి సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు ఆర్.ఎస్. ప్రసన్న ఆరో స్థానంలో నిలువగా.. మెట్రో ఇన్ డినోతో అనురాగ్ బసు ఏడో స్థానంలో నిలిచాడు. మలయాళం కొత్త లోక సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న దర్శకుడు డొమినిక్ అరుణ్ ఎనిమిదో స్థానంలో చోటు దక్కించు కోగా.. ఛావా దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ 9వ స్థానం, హోమ్ బౌండ్ చిత్రంతో నీరజ్ ఘైవాన్ 10వ స్థానంలో చోటు దక్కించుకున్నాడు.

# వర్కింగ్ అవర్స్‌తో సినిమా నడవదు

### ఔట్‌పుట్ రావాలంటే..సమిష్టిగా పనిచేయాల్సిందే

### తాజాగా నటులు రానా, దుల్కర్ సల్మాన్ వ్యాఖ్యలు

బాలీవుడ్ స్టార్ నటి దీపికా పదుకొణెలి ఇటీవల వర్కింగ్ అవర్స్‌పై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయి. రోజుకు ఎనిమిది గంటల పని చాలు..అతిగా వర్క్ చేయడం ఆరోగ్యానికి మంచిది కాదు అని ఆమె చెప్పిన మాటలు హాట్ టాపిక్ అయ్యాయి. ఈ వ్యాఖ్యల కారణంగా ఆమెను 'స్పిరిట్', 'కల్కి 2' ప్రాజెక్టుల నుంచి తప్పించేశారని వచ్చిన వార్తలు మరింత వివాదాన్ని రేకెత్తించాయి. జీవితం-పని మధ్య బ్యాలెన్స్ చాలా అవసరం అని దీపిక చెప్పిన మాటలకి పలువురు సెలబ్రిటీలు ఆమెకు మద్దతు తెలిపారు. మనసు, శరీరం ఒత్తిడిలో ఉన్నప్పుడు మంచి అవుట్‌పుట్ సాధ్యం కాదని కూడా ఆమె స్పష్టం చేశారు.

అయితే ఈ వివాదంపై నటుడు దగ్గుబాటి రానా తాజాగా స్పందించారు. సినిమా ఇండస్ట్రీ సాధారణ ఉద్యోగం కాదు. నటన ఒక లైఫ్‌స్టైల్. ఎనిమిది గంటలు కూర్చొని అద్భుతమైన అవుట్‌పుట్ ఇచ్చే ఫీల్డ్ ఇది కాదని రానా వెల్లడించారు. ఒక మంచి సీన్ రావాలంటే కెమెరా నుంచి లైటింగ్ వరకు, నటీనటులు నుంచి టెక్నీషియన్ల వరకూ అందరూ సమయం పట్టించుకోకుండా అంకితభావంతో పని చేస్తారని ఆయన అన్నారు. ఇక్కడ 8 గంటల రూల్ ప్రాక్టికల్‌గా చాలా కష్టం అని స్పష్టం చేశారు. నటుడు దుల్కర్ సల్మాన్ కూడా ఈ విషయంపై తన అభిప్రాయం వ్యక్తం చేశారు. వివిధ పరిశ్రమలలో వర్క్ మోడల్ ఒక్కో రకంగా ఉంటుంది.




తెలుగులో మహానటి చేస్తున్నప్పుడు కొన్నిసార్లు సాయంత్రం ఆరు గంటలకే షూటింగ్ అయిపోయేది. తమిళంలో పరిస్థితి కొంచెం వేరుగా ఉంటుంది. ఆదివారాలు కూడా సెలవు ఇస్తారు. ఒక రోజు అతిగా పనిచేయడం కంటే, రోజూ కొంచెం అదనంగా పనిచేయడం బెస్ట్ అని దుల్కర్ స్పష్టం చేశారు. ఇండస్ట్రీ ధోరణి, ప్రాజెక్ట్ డిమాండ్స్ మీద వర్కింగ్ అవర్స్ ఆధారపడి ఉంటాయి అని ఆయన స్పష్టం చేశారు.

మలయాళంలో షూటింగ్ ప్రారంభించిన తర్వాత ఎప్పుడు పూర్తి చేస్తారో కూడా తెలియదు.. ఇక తమిళంలో ఈ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంటుంది. ఒక రోజు అదనపు షూటింగ్ కంటే.. రోజూ కొన్ని గంటలు అదనంగా పనిచేయడం సులువే కదా' అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీపికా పదుకొణెలి వ్యాఖ్యలపై రానా,దుల్కర్ స్పందించడంతో సినీ పరిశ్రమలో వర్కింగ్ అవర్స్‌పై చర్చ మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది.

# ప్రియాంక చోప్రాకు కల్కిలో ఆఫర్?

ప్రపంచవ్యాప్తంగా స్టార్‌డమ్ సంపాదించిన గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రాకు తెలుగు ప్రేక్షకులలోను ప్రత్యేక గుర్తింపు ఉంది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు తనదైన ముద్ర వేసుకున్న ఆమె మహేష్ బాబు- ఎస్.ఎస్.రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం వారణాసిలో మందాకిని అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. మహేష్ బాబు కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈవెంట్‌లో ప్రియాంక తన లుక్‌తో ఆకట్టుకుంది. అయితే ఒకవైపు వారణాసి చిత్రం చేస్తున్న ప్రియాంక చోప్రా ఇప్పుడు మరో తెలుగు సినిమాకి సైన్ చేసిందని అంటున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న కల్కి 2 కోసం ఆమెని సంప్రదించగా దానికి ప్రియాంక గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. కల్కి తొలి పార్ట్‌లో నటించిన దీపికా పదుకొణెలి పలు కారణాల వలన తప్పుకోవడంతో ఆ స్థానంలో ప్రియాంకని తీసుకుంటున్నట్టు టాక్.సీక్వెల్‌లో కమల్ హాసన్ విలన్‌గా కనిపించి తన నటనతో ప్రేక్షకుల మైండ్ బ్లాక్ చేయనున్నాడు. సినిమాపై



అంచనాలు భారీగానే ఉన్నాయి. మరి ప్రియాంక ఇందులో నటించనుందని వస్తున్న వార్తలలో నిజం ఎంత ఉందనేది తెలియాల్సి ఉంది. 2000లో మిస్ వరల్డ్‌గా కిరీటాన్ని గెలుచుకున్న ప్రియాంక, తర్వాత హిందీ చిత్రాల్లో వరుస విజయాలు సాధించారు. ఫ్యాషన్ చిత్రంతో జాతీయ ఉత్తమ నటి అవార్డును గెలుచుకుని దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందారు. ఆ తర్వాత హాలీవుడ్‌లో క్వాంటికో, బేవాచ్, సిటాడెల్ వంటి ప్రాజెక్టులతో అంతర్జాతీయ స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించారు. రామ్ చరణ్‌తో కలిసి ఆమె నటించిన జంజీర్ రీమేక్‌తో టాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితురాలయ్యారు. ఆ చిత్రం తెలుగులో తుఫాన్‌గా విడుదలైంది.

## సమంతకు నిడుమోరు గృహంలోకి ఆహ్వానం

### ఎమోషనల్ పోస్ట్ పంచుకున్న రాజ్ సోదరి శీతల్




అగ్ర కథానాయిక సమంత, దర్శకుడు రాజ్ నిడిమోరు జంటకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇక డిసెంబర్ 2న సమంతకు అత్త వారింట్లో గ్రాండ్ వెల్‌కమ్ లభించింది. ఈ మేరకు రాజ్ సోదరి శీతల్ ఈ జంటకు విషెస్ చెబుతూ ఒక ఎమోషనల్ నోట్ పంచుకున్నారు. నిడిమోరు ఫ్యామిలీలోకి సమంతను ఆహ్వానిస్తూ ఎప్పుడూ ఆమెకు అండగా ఉంటానని అన్నారు. ప్రస్తుతం ఈ ఫ్యామిలీ ఫోటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఆనందంతో మాటలు రావడం లేదు. గొప్ప భక్తుడు ఆర్తితో నిండిన హృదయంతో శివలింగాన్ని ఆలింగనం చేసుకుంటే ఎంత ఆనందంగా ఉంటాడో ఈరోజు నేను అలా ఉన్నాను. ఆనందబాష్పాలతో నా హృదయం ఉప్పొంగుతోంది. నేడు మా కుటుంబం పరిపూర్ణమైంది. సమంత- రాజ్ ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ముందుకుసాగుతుండడం చూసి మాకెంతో గర్వంగా ఉంది. ఒకరిపై ఒకరికి గౌరవం, నిజాయతీతో రెండు హృదయాలు ఒకే మార్గాన్ని ఎంచుకున్నప్పుడు వారి జీవితం ప్రశాంతతో నిండిపోతుంది. మేము వీరికి ఎప్పుడూ అండగా ఉంటాము' అని రాసుకొచ్చారు. ఈషా ఫౌండేషన్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

## ప్రియాంక చోప్రాకు కల్కిలో ఆఫర్?

ప్రపంచవ్యాప్తంగా స్టార్‌డమ్ సంపాదించిన గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రాకు తెలుగు ప్రేక్షకులలోను ప్రత్యేక గుర్తింపు ఉంది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు తనదైన ముద్ర వేసుకున్న ఆమె మహేష్ బాబు- ఎస్.ఎస్.రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం వారణాసిలో మందాకిని అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. మహేష్ బాబు కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈవెంట్‌లో ప్రియాంక తన లుక్‌తో ఆకట్టుకుంది. అయితే ఒకవైపు వారణాసి చిత్రం చేస్తున్న ప్రియాంక చోప్రా ఇప్పుడు మరో తెలుగు సినిమాకి సైన్ చేసిందని అంటున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న కల్కి 2 కోసం ఆమెని సంప్రదించగా దానికి ప్రియాంక గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. కల్కి తొలి పార్ట్‌లో నటించిన దీపికా పదుకొణెలి పలు కారణాల వలన తప్పుకోవడంతో ఆ స్థానంలో ప్రియాంకని తీసుకుంటున్నట్టు టాక్.సీక్వెల్‌లో కమల్ హాసన్ విలన్‌గా కనిపించి తన నటనతో ప్రేక్షకుల మైండ్ బ్లాక్ చేయనున్నాడు. సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. మరి ప్రియాంక ఇందులో నటించనుందని వస్తున్న వార్తలలో నిజం ఎంత ఉందనేది తెలియాల్సి ఉంది.

## ఐటమ్ సాంగ్‌లతో పూజ అదుర్స్

### అల్లు అర్జున్-అట్లీ సినిమాలో ఛాన్స్ వచ్చినట్లు ప్రచారం



తెలుగు సినీ పరిశ్రమలో ఒకప్పుడు టాప్ హీరోలందరి సరసన వరుసగా నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పూజా హెగ్డే, గత కొన్నేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఆమె నటించిన కొన్ని పెద్ద సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోయినా స్టార్ ఇమేజ్ ఏమాత్రం తగ్గలేదు. గ్లామర్, డాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ లాంటి అంశాల్లో పూజాతో సరితూగే వారు లేరని చెప్పాలి. అల్లు అర్జున్, మహేశ్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్, రామ్ చరణ్ వంటి అగ్రనటులతో నటించటం ఆమె కెరీర్‌కే ప్రత్యేక గుర్తింపునిచ్చింది వరుస ఫ్లాప్‌ల వల్ల లీడ్ రోల్స్ తగ్గినా, పూజా మాత్రం వెనక్కి తగ్గలేదు. హీరోయిన్‌గా కాకపోయినా, స్పెషల్ సాంగ్స్, స్పెషల్ రోల్స్ చేసుకుంటూ తన స్టార్ ప్రెజెన్స్‌ను కొనసాగించాలని నిర్ణయించుకుంది. 'కూలీ' సినిమాలో 'మౌనిక' సాంగ్ విజయంతో పూజా మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆమె డాన్స్, లుక్స్, గ్లామర్ ఆ పాటను దక్షిణాది వ్యాప్తంగా వైరల్ చేశాయి. ఈ సాంగ్ హిట్ తర్వాత పూజాకు స్పెషల్ సాంగ్ ఆఫర్లు వరుసగా వస్తున్నాయి. ఇండస్ట్రీ టాక్ ప్రకారం, అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ ప్రాజెక్ట్‌లోని ప్రత్యేక గీతం కోసం పూజా హెగ్డేను ఫైనల్ చేసినట్లు సమాచారం. ఈ సాంగ్ కోసం ఆమెకు రూ.5 కోట్లు పారితోషికం ఆఫర్ చేసినట్లు టాలీవుడ్ సర్కిల్స్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఒక ఐటెమ్ సాంగ్‌కి ఇది అరుదైన భారీ రేమ్యునరేషన్. ఇది పూజా మార్కెట్ ఇంకా బలంగానే ఉందని మరోసారి నిరూపిస్తోంది. సినిమా అవకాశాలు తగ్గినా, సోషల్ మీడియాలో మాత్రం పూజా హాట్ ఫేవరెట్. 2010లో మిస్ ఇండియా పోటీలో రెండోస్థానం సాధించి గ్లామర్ రంగంలోకి అడుగుపెట్టిన పూజా హెగ్డే 2012లో తమిళం 'ముగమూడి' ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. 2014లో వరుణ్ తేజ్ సరసన 'ముకుంద' తో టాలీవుడ్‌కి పరిచయం కాగా, ఆ తర్వాత 'ఒక లైలా కోసం', బాలీవుడ్‌లో 'మోహెంజో దారో' వంటి సినిమాలతో ప్రయాణం కొనసాగించింది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలకంటే స్పెషల్ సాంగ్‌లపైనే దృష్టి పెడుతుంది. స్పెషల్ సాంగ్‌లతో తన మార్కెట్‌ను తిరిగి పదిలం చేసుకుంటున్న పూజా, త్వరలోనే మళ్లీ స్టార్ హీరోల సరసన హీరోయిన్‌గా కనిపించే అవకాశాలు బలంగా ఉన్నాయని టాక్.

# 358 కొట్టినా.. భారత్‌కు తప్పని ఓటమి

- దక్షిణాఫ్రికా రికార్డు విజయం
- 1-1తో సిరీస్ సమం
- కోహ్లీ, రుతురాజ్ శతకాలు వృథా
- సఫారీలను గెలిపించిన మార్క్రమ్, డెవాల్డ్ బ్రెవిస్




రాయ్‌పూర్ : భారీ స్కోర్లు నమోదైన రెండో వన్డేలో బౌలింగ్ వైఫల్యంతో భారత జట్టుకు ఓటమి తప్పలేదు. ప్రత్యర్థి ఎదుట 359 పరుగుల రికార్డు లక్ష్యాన్ని నిర్దేశించినా బౌలర్లు తేలిపోవడంతో దక్షిణాఫ్రికా 4 వికెట్ల తేడాతో విజయఢంకా మోగించింది. ఛేదనలో నిలకడగా ఆడిన ఆ జట్టు.. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' మార్క్రమ్ (98 బంతుల్లో 110, 10 ఫోర్లు, 4 సిక్సులు), మాథ్యూ బ్రీట్జ్‌కే (64 బంతుల్లో 68, 5 ఫోర్లు), డెవాల్డ్ బ్రెవిస్ (34 బంతుల్లో 54, 1 ఫోర్, 5 సిక్సులు) రాణించడంతో లక్ష్యాన్ని మరో నాలుగు బంతులుండగానే పూర్తిచేసింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టపోయి 358 రన్స్ సాధించింది. విరాట్ కోహ్లీ (93 బంతుల్లో 102, 7 ఫోర్లు, 2 సిక్సులు) వరుసగా రెండో సెంచరీ చేయగా రుతురాజ్ గైక్వాడ్ (83 బంతుల్లో 105, 12 ఫోర్లు, 2 సిక్సులు) తన కెరీర్‌లో తొలి సెంచరీని నమోదుచేశాడు. కెప్టెన్ రాహుల్ (66లి) మరో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. సిరీస్ విజేతను నిర్ణయించే ఆఖరి వన్డే ఈనెల 6న వైజాగ్‌లో జరుగుతుంది.



### ఎక్కడా తగ్గలే..

రికార్డు ఛేదనలో దక్షిణాఫ్రికా ఎక్కడా వెనుకడుగు వేయలేదు. 25 పరుగుల వద్దే ఆ జట్టు డికాక్ (8) రూపంలో తొలి వికెట్‌ను కోల్పోయినా ఆ తర్వాత నిలకడగా ఆడింది. బవుమా (46), మార్క్రమ్ జోడీ రెండో వికెట్‌కు సెంచరీ (101) భాగస్వామ్యం నెలకొల్పి దక్షిణాఫ్రికాను పోటీలోకి తెచ్చింది. ఆది నుంచే భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగిన మార్క్రమ్‌కు బవుమా చక్కని సహకారం అందించడంతో సఫారీల రన్‌రేట్ 6కు తగ్గకుండా సాగింది. కుల్‌దీప్ బౌలింగ్‌లో సింగిల్‌తో అర్ధ సెంచరీ పూర్తిచేసిన మార్క్రమ్.. అతడే వేసిన 18వ ఓవర్లో ఇచ్చిన క్యాచ్‌ను లాంగాన్ వద్ద జైస్వాల్ జారవిడవడంతో బతికిపోయాడు. ఇదే భారత కొంపముంచింది. జడేజా బౌలింగ్‌లో సిక్స్‌తో 90లలోకి వచ్చిన అతడు.. ఫోర్, సింగిల్‌తో వన్డేల్లో తన నాలుగో శతకాన్ని నమోదు చేశాడు. సెంచరీ తర్వాత అతడు రాణా బౌలింగ్‌లో గైక్వాడ్‌కు క్యాచ్‌ఇచ్చినా మార్క్రమ్ స్థానంలో వచ్చిన బ్రెవిస్ దూకుడుగా ఆడాడు. బ్రెవిస్, బ్రీట్జ్‌కే కలిసి నాలుగో వికెట్‌కు 63 బంతుల్లోనే 92 రన్స్ జోడించడంతో దక్షిణాఫ్రికా గెలుపు దాదాపు ఖాయమైంది. కుల్‌దీప్ 41వ ఓవర్లో బ్రెవిస్, ప్రసిద్ధ్ 44వ ఓవర్లో బ్రీట్జ్‌కే, 45వ ఓవర్లో యాన్సెన్ (2) ఔట్ అయినా కార్బిన్ బాష్ (29లి) ఆ గెలుపు లాంఛనాన్ని పూర్తిచేశాడు.

### సంక్షిప్త స్కోర్లు

భారత్: 50 ఓవర్లలో 358/5 (రుతురాజ్ 105, కోహ్లీ 102, యాన్సెన్ 2/63, బర్గర్ 1/43)

దక్షిణాఫ్రికా: 49.2 ఓవర్లలో 362/6 (మార్క్రమ్ 110, బ్రీట్జ్‌కే 68, అర్ష్‌దీప్ 2/54, ప్రసిద్ధ్ 2/85)

### రుతురాజ్, కోహ్లీ శతక జోరు

ఓపెనర్లు జైస్వాల్(22), రోహిత్‌శర్మ(14) మరోమారు విఫలం కావడంతో 62 పరుగులకే టీమ్‌ఇండియా ఓపెనర్ల వికెట్లు కోల్పోయింది. ఈ తరుణంలో సూపర్ ఫామ్‌మీదున్న విరాట్ కోహ్లీ(93 బంతుల్లో 102, 7ఫోర్లు, 2సిక్సులు), రుతురాజ్ గైక్వాడ్(83 బంతుల్లో 105, 12ఫోర్లు, 2సిక్సులు) సెంచరీలతో కదం తొక్కారు. వన్డేల్లో తన స్థానంపై వస్తున్న విమర్శలకు కోహ్లీ మరోమారు అద్భుత శతకంతో సమాధానం చెప్పాడు. మరో ఎండ్‌లో రుతురాజ్ వచ్చిన అవకాశాన్ని చక్కగా సద్వినియోగం చేసుకున్నాడు.

దేశవాళీ ఫామ్‌ను కొనసాగిస్తూ వన్డేల్లో రుతురాజ్ తొలి సెంచరీని ఖాతాలో వేసుకున్నాడు. వన్డేల్లో తనకు తిరుగులేదని చాటిచెబుతూ కోహ్లీ 53వ సెంచరీతో కోహ్లీ కొత్త చరిత్ర లిఖించాడు. వీరిద్దరి బ్యాటింగ్‌తో జోరు మీద కనిపించిన ఇన్నింగ్స్ రుతురాజ్ నిష్క్రమణతో కుదుపునకు లోనైంది. యాన్సెన్ బౌలింగ్‌లో రుతురాజ్ ఔట్ కావడంతో మూడో వికెట్‌కు 195 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆఖర్లో కెప్టెన్ రాహుల్(43 బంతుల్లో 66 నాటౌట్, 6ఫోర్లు, 2సిక్సులు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో టీమ్‌ఇండియా 350కి పైగా మార్క్ అందుకుంది.

## తిరిగి టీంలోకి వచ్చిన శుభ్‌మన్

**టీ20 సిరీస్‌కు ఇండియా జట్టు ప్రకటన**



దక్షిణాఫ్రికాతో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు బీసీసీఐ భారత జట్టును ప్రకటించింది. మెడ గాయం కారణంగా దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌కు దూరమైన వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తిరిగి జట్టులోకి వచ్చాడు. సూర్యకుమార్ యాదవ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. దక్షిణాఫ్రికా ప్రస్తుతం టీమిండియా వన్డేలు ఆడుతోంది. రెండో వన్డే రాయ్‌పూర్‌లో జరుగుతోంది. మూడో వన్డే ఆరో తేదీ విశాఖలో జరగనుంది. ఈ సిరీస్‌కు రాహుల్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ డిసెంబర్ 9 నుంచి డిసెంబర్ 19 వరకు జరుగుతుంది. డిసెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు బీసీసీఐ 15 మంది సభ్యుల భారత జట్టును ప్రకటించింది. 2025 ఆసియా కప్‌లో ఆడిన జట్టునే సెలక్టర్లు ఎంపిక చేశారు. వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ నలుగురు స్పిన్నర్లు. అదనంగా, 15 మంది సభ్యుల జట్టులో ముగ్గురు ఫాస్ట్ బౌలర్లు ఉన్నారు: జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా. బ్యాటింగ్ విభాగంలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ, సంజూ శాంసన్ ఉన్నారు. జితేష్, శాంసన్ ఇద్దరు వికెట్ కీపర్లు. దక్షిణాఫ్రికాతో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు భారత జట్టు - సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివం దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ, సంజు శామ్సన్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్ భారత్-దక్షిణాఫ్రికా మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తొలి మ్యాచ్ డిసెంబర్ 9న కటక్‌లో జరుగుతుంది. రెండో టీ20 మ్యాచ్ డిసెంబర్ 11న న్యూ చండీగఢ్‌లో, మూడో టీ20 మ్యాచ్ డిసెంబర్ 14న ధర్మశాలలో జరుగుతుంది. నాలుగో టీ20 మ్యాచ్ డిసెంబర్ 17న లక్నోలో, చివరి, ఐదవ టీ20 మ్యాచ్ డిసెంబర్ 19న అహ్మదాబాద్‌లో జరుగుతుంది.

## గంభీర్ నాపై ఫుల్ ప్రెజర్ పెట్టేస్తున్నాడు..

రాయ్‌పూర్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరగనున్న రెండో వన్డే మ్యాచ్‌కు ముందు, భారత యువ బ్యాటర్ తిలక్ వర్మ తన ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో కోచ్ గౌతమ్ గంభీర్ పాత్ర గురించి కీలక విషయాలను పంచుకున్నాడు. ప్రాక్టీస్‌లో గంభీర్ వ్యూహం గౌతమ్ గంభీర్ తనను ప్రాక్టీస్ సెషన్లలో ఉద్దేశపూర్వకంగా ఒత్తిడికి గురిచేస్తారని తిలక్ వర్మ తెలిపాడు. "గౌతమ్ సర్ నాకు ఎప్పుడూ ఆత్మవిశ్వాసాన్ని ఇస్తారు. నా దగ్గర నైపుణ్యం ఉందని, అన్ని ఫార్మాట్లలో రాణించగలనని చెబుతుంటారు. అయితే, మ్యాచ్‌లలో ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో నేర్చుకునేందుకు ఆయన ప్రాక్టీస్ సెషన్లలోనే నాపై ఒత్తిడి తెస్తారు. నా సామర్థ్యంపై నమ్మకం ఉండటంతో ఆయన ఎప్పుడూ నాకు సవాళ్లు విసురుతుంటారు. ఆ మద్దతు నాకు చాలా విలువైనది," అని తిలక్ వర్మ పేర్కొన్నాడు. సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతో కలిసి ఆడటం తన ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తుందని తిలక్ వర్మ చెప్పాడు. "రోహిత్ భాయ్, విరాట్ భాయ్ జట్టులో ఉంటే కాన్ఫిడెన్స్ లెవల్స్ పూర్తిగా వేరుగా ఉంటాయి. వారి వద్ద అపారమైన అనుభవం, జ్ఞానం ఉన్నాయి. వారి నుంచి సాధ్యమైనంత ఎక్కువ నేర్చుకోవడానికి ప్రయత్నిస్తాను," అని ఆయన అన్నాడు. ముఖ్యంగా విరాట్ కోహ్లీ ఫిట్‌నెస్, వికెట్ల మధ్య పరుగెత్తే తీరు గురించి ఆయనతో ఎక్కువగా చర్చిస్తానని తిలక్ తెలిపాడు. విరాట్ కోహ్లీలోని తీవ్రత అద్భుతమని, ఆయనతో కలిసి బ్యాటింగ్ చేయడం, వికెట్ల మధ్య పరుగెత్తడం తనకు ఎంతో ఇష్టమని పేర్కొన్నాడు. రాంచీలో జరిగిన మొదటి వన్డేలో భారత్ 17 పరుగుల తేడాతో విజయం సాధించి, మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ తన 52వ వన్డే సెంచరీతో రికార్డు సృష్టించగా, రోహిత్ శర్మ అర్ధశతకంతో రాణించాడు. బుధవారం రాయ్‌పూర్‌లో జరగనున్న రెండో వన్డేలో గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని భారత్ భావిస్తోంది. అంతకుముందు జరిగిన టెస్టు సిరీస్‌లో భారత్ 0-2తో వైట్‌వాష్ అయిన సంగతి తెలిసిందే.

## చిక్కుల్లో పేసర్ హర్షిత్ రాణా

టీమిండియా స్టార్ పేసర్ హర్షిత్ రాణా చిక్కుల్లో పడ్డాడు. సౌతాఫ్రికాతో తొలి వన్డేలో అత్యుత్సాహం ప్రదర్శించిన హర్షిత్ రాణాపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) కఠిన చర్యలు తీసుకుంది. ఐసీసీ రూల్స్‌కు విరుద్ధంగా ప్రవర్తించినందుకు గట్టిగా మందలించడంతో పాటు ఓ డీ మెరిట్ పాయింట్ కేటాయించింది. రాంచీ వేదికగా గత ఆదివారం జరిగిన తొలి వన్డేలో హర్షిత్ రాణా ప్రత్యర్థి ఆటగాళ్లను ఔట్ చేసిన తర్వాత అతిగా సంబరాలు చేసుకున్నారు. ముఖ్యంగా డెవాల్డ్ బ్రెవిస్ వికెట్ తీసి పెవిలియన్‌కు వెళ్లిపోవాలంటూ సైగలు చేశాడు. ఈ ఓవరాక్షన్‌పై అంపైర్లు మ్యాచ్ రిఫరీకి ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టి చర్యలు తీసుకున్నారు. ఈ నేరాన్ని హర్షిత్ రాణా అంగీకరించడంతో వార్నింగ్‌తో పాటు ఓ డీ మెరిట్ పాయింట్ కేటాయించింది. ఈ మేరకు ఐసీసీ ఓ ప్రకటనను విడుదల చేసింది.'గత 24 నెలల్లో హర్షిత్ రాణాకు ఇది డీమెరిట్ పాయింట్. ఈ కుడిచేతి వాటం పేసర్ తన తప్పిదాన్ని అంగీకరించాడు. మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ విధించిన శిక్షకు సమ్మతం తెలిపాడు. హర్షిత్ రాణా ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్లేయర్స్ అండ్ ప్లేయర్ సపోర్ట్ పర్సనల్ నిబంధనల్లోని ఆర్టికల్ 2.5 రూల్‌ను ఉల్లంఘించాడు. ఈ రూల్ ప్రకారం అంతర్జాతీయ మ్యాచ్‌లో బ్యాటర్ ఔటైనప్పుడు రెచ్చగొట్టేలా ప్రవర్తించడం, సైగలు చేయడం చేయవద్దు.'అని ఐసీసీ తమ ప్రకటనలో పేర్కొంది.

# ఎవరైనా దేశవాలీలో ఆడాల్సిందే

టీమిండియా మాజీ సారథులు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరికీ బీసీసీఐ చాలా క్లియర్ మెసేజ్ పంపింది. వారి ఫామ్ అద్భుతంగా ఉన్నా, ఫిట్‌నెస్ మెరుగుపడినా.. జాతీయ జట్టుకు ఆడనప్పుడు తప్పకుండా దేశవాళీ క్రికెట్‌లో తమ రాష్ట్ర జట్లకు ప్రాతినిధ్యం వహించాల్సిందేనని బోర్డు కరాఖండీగా చెప్పింది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో వచ్చిన ఈ కఠిన నిర్ణయం.. అత్యుత్తమ ఆటగాళ్లకు కూడా వర్తించనుంది. టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కోచ్ గౌతమ్ గంభీర్.. రోహిత్ శర్మకు ఒక విషయం స్పష్టం చేశారు. అదేంటంటే, 2027 ఐసీసీ వన్డే వరల్డ్ కప్ జట్టులో స్థానం నిలబెట్టుకోవాలంటే, విజయ్ హజారే ట్రోఫీలో కచ్చితంగా ఆడాల్సిందేనని ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు రోహిత్ శర్మ రాబోయే విజయ్ హజారే ట్రోఫీ సీజన్‌కు ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు తన లభ్యతను ధృవీకరించినట్లు రిపోర్టులు చెబుతున్నాయి. గతంలో బార్డర్-గవాస్కర్ ట్రోఫీకి ముందు, ఇదే పాలసీలో భాగంగా రోహిత్, విరాట్ కోహ్లీ ఇద్దరూ రంజీ ట్రోఫీలో కూడా ఆడాల్సి వచ్చింది. ఈ దేశవాళీ క్రికెట్ పాలసీకి విరాట్ కోహ్లీ కూడా లొంగక తప్పలేదు. ఢిల్లీ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీలో ఢిల్లీ తరఫున ఆడటానికి సిద్ధంగా ఉన్నట్లు అధికారికంగా ప్రకటించారు. కోహ్లీ గ్రూప్ దశలోని నాలుగు మ్యాచ్‌ల్లో ఆడనున్నాడు. ఢిల్లీ జట్టు డిసెంబర్ 24 నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నీలో తమ మొదటి మ్యాచ్‌ను ఆంధ్రతో అలూర్‌లో ఆడనుంది. దాదాపు 15 ఏళ్ల తర్వాత కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీలో ఆడటం ఇదే మొదటిసారి కానుంది. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ (రోహిత్), %=జదీ% (కోహ్లీ) కెప్టెన్‌లుగా తరచూ తలపడే ఈ ఇద్దరు దిగ్గజాలు, దాదాపు 15 ఏళ్లలో దేశవాళీ క్రికెట్‌లో ఒకరిపై ఒకరు ఆడలేదు. ఈసారి విజయ్ హజారే ట్రోఫీలో రోహిత్ (ముంబై), కోహ్లీ (ఢిల్లీ) గ్రూపులు వేరుగా ఉన్నప్పటికీ, వారి జట్లు కనుక నాకౌట్ రౌండ్స్‌కు చేరుకుంటే, ఈ ఇద్దరు భారత వెటరన్స్ ఒకరిపై ఒకరు తలపడే అద్భుతమైన అవకాశం ఉంది. ఈ పోరు కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ దేశవాళీ టోర్నమెంట్‌లోకి రోహిత్ శర్మ మరింత బలమైన ఆటగాడిగా తిరిగి వస్తున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనకు ముందు దాదాపు 11 కిలోల బరువు తగ్గి, ఫిట్‌నెస్‌ను గణనీయంగా మెరుగుపరు చుకున్న రోహిత్ మరింత చురుకుగా కనిపిస్తున్నాడు.




అంతర్జాతీయ క్రికెట్‌కు తిరిగి వచ్చిన తర్వాత ఆడిన 4 మ్యాచ్‌ల్లో 86.33 సగటుతో ఏకంగా 259 పరుగులు చేసి, భారత్‌కు అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. ఇందులో రెండు హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీ ఉన్నాయి. ఇప్పుడు విజయ్ హజారే ట్రోఫీలో కూడా అదే ఫామ్‌ను కొనసాగించాలని రోహిత్ చూస్తున్నాడు.

## మోహిత్ శర్మ క్రికెట్‌కు వీడ్కోలు

టీమిండియా వెటరన్ పేసర్ మోహిత్ శర్మ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు అన్ని ఫార్మాట్స్‌కు అధికారికంగా రిటైర్మెంట్ ప్రకటిస్తున్నానని తెలిపాడు. బుధవారం ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా 37 ఏళ్ల మోహిత్ శర్మ తన నిర్ణయాన్ని వెల్లడించాడు.'ఈ రోజు నేను అన్ని ఫార్మాట్లకు వీడ్కోలు పలుకుతున్నాను. హర్యానాకు ప్రాతినిధ్యం వహించడం నుంచి భారత్ జెర్సీ ధరించి ఐపీఎల్ ఆడేవరకు సాగిన నా ప్రయాణం నాకు దక్కిన వరం.'అని మోహిత్ శర్మ పేర్కొన్నాడు. మోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై తన చివరి ఐపీఎల్ టీమ్ ఢిల్లీ క్యాపిటల్స్ స్పందించింది. 'మీ బ్యాక్-ఆఫ్-ది-హ్యాండ్ స్లోయర్ బంతులతో డెత్ ఓవర్లలో బౌలింగ్‌ను విప్లవాత్మకం చేశారు. గొప్ప కెరీర్‌కు అభినందనలు, మోహిత్ భాయ్' అని ప్రశంసించింది.అంతర్జాతీయ క్రికెట్‌లో మోహిత్ శర్మ సుదీర్ఘ కాలం ఆడకపోయినప్పటికీ బౌలర్‌గా తనదైన ముద్ర వేసుకున్నాడు. హర్యానాతో దేశవాళీ క్రికెట్ కెరీర్ ప్రారంభించిన మోహిత్ శర్మ.. భారత్‌కు కూడా ప్రాతినిధ్యం వహించాడు. కానీ ఐపీఎల్ 2013లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున మెరుగైన ప్రదర్శన చేయడంతోనే అతనికి గుర్తింపు లభించింది. ముఖ్యంగా డెత్ ఓవర్ల స్పెషలిస్ట్‌గా అతనికి ప్రత్యేక గుర్తింపు ఉంది. భారత్ తరఫున 2013లో జింబాబ్వేతో జరిగిన వన్డే మ్యాచ్‌తో మోహిత్ శర్మ అరంగేట్రం చేశాడు.

## స్వదేశంలో కోహ్లీ 6,500 వన్డే పరుగులు

దక్షిణాఫ్రికాతో జరుగుతోన్న రెండో వన్డేలో టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ మరో ఘనత సాధించాడు. మొన్న రాంఛీలో జరిగిన తొలి వన్డేలో సెంచరీ సాధించిన కోహ్లీ.. ఇప్పుడు రెండో వన్డేలోనూ సెంచరీతో అదరగొట్టాడు. దీంతో వన్డేల్లో అత్యధిక శతకాలు సాధించిన రెండో బ్యాటర్‌గా ఘనత సాధించడం సహా స్వదేశంలో 6,500 వన్డే పరుగులు చేసిన రెండవ బ్యాటర్‌గానూ నిలిచాడు. రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో దక్షిణాఫ్రికాతో జరిగిన 2వ వన్డేలో కోహ్లీ ఈ మైలురాయిని చేరుకున్నాడు. అయితే కోహ్లీ కంటే ముందు అత్యధిక సెంచరీలు, స్వదేశంలో 6,500 పరుగులు రాబట్టిన బ్యాటర్ల లిస్టులో మాస్టర్ బ్లాస్టర్ సచిన టెండూల్కర్ ముందున్నాడు. ఆ తర్వాత రెండో స్థానంలో విరాట్ కోహ్లీ నిలిచాడు. రాయ్‌పూర్‌లో జరుగుతోన్న వన్డేలో కోహ్లీ తన 40వ పరుగుతో సచిన్ టెండూల్కర్ మైలురాయిని చేరుకున్నాడు. అయితే విరాట్ కోహ్లీ మాత్రం తన 126 మ్యాచ్ (123 ఇన్నింగ్స్)లో స్వదేశంలో జరిగిన వన్డే మ్యాచ్‌ల్లో 6,500 పరుగులు రాబట్టిన ఈ ఘనత సాధించడం గమనార్హం. అయితే సచిన్ టెండూల్కర్ మాత్రం తాను ఆడిన 164 స్వదేశీ వన్డేల్లో 48.11 సగటుతో 6,976 పరుగులు రాబట్టి ఆ జాబితాలో తొలిస్థానంలో ఉన్నాడు. సచిన్ కేవలం 20 సెంచరీలు, 38 హాఫ్ సెంచరీలు సాధించాడు. మరోవైపు విరాట్ కోహ్లీ ఇప్పటికే 25 సెంచరీలు సాధించి.. స్వదేశీ వన్డేల్లో అత్యధిక సెంచరీలు సాధించిన బ్యాటర్‌గా నిలిచాడు. విరాట్ కోహ్లీ, సచిన టెండూల్కర్ తప్ప మరెవరూ టీమ్‌ఇండియా బ్యాటర్లు స్వదేశంలో జరిగిన వన్డేల్లో 5,500 పరుగులు చేయకపోవడం గమనార్హం. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ 5,406 రన్స్ చేసి ఈ జాబితాలో కోహ్లీ కంటే వెనుక స్థానంలో ఉన్నాడు. అదే విధంగా స్వదేశంలో 5,000 కంటే ఎక్కువ పరుగులు చేసిన మరో ఆటగాడిగా జాక్వెస్ కల్లిస్ కూడా ఈ జాబితాలో ఉన్నాడు. క్రికెట్ గణాంకాల ప్రకారం.. స్వదేశంలో వన్డేల్లో విజయవంతమైన రన్-ఛేజింగ్‌లలో కోహ్లీ అత్యధిక పరుగులు సాధించాడు. ఈ విషయంలో అతను 82.12 సగటుతో (11 సెంచరీలు) 2,710 పరుగులు సాధించాడు. సచిన్ 2,308 పరుగులతో కోహ్లీ తర్వాతి స్థానంలో ఉన్నాడు.

# సిఐటియు రాష్ట్ర ఐదవ సభలను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్.
- సిఐటియు రాష్ట్ర 5 వ మహాసభలను జయప్రదం చేయలని గోడ పోస్టర్ ఆవిష్కరణ.




కరీంనగర్/హుజురాబాద్ /డిసెంబర్ 03/అక్షరం న్యూస్:
సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) హుజురాబాద్ మండల కార్యాలయంలో గోడ పోస్టర్ ఆవిష్కరణ అనంతరం %జఞఖ% జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర 5వ జిల్లా మహాసభలు 2025 డిసెంబర్ 7,8,9 తేదిలో మెదక్ పట్టణ కేంద్రంలో జరగనున్న మహాసభల విజయవంతం చేయాలని హుజురాబాద్ మండల ఉద్యోగ, కార్మిక వర్గాన్ని కోరారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా డిసెంబర్ 7న ఉదయం 11.30 గంటలకు మెదక్ పట్టణంలోని చిల్డ్రన్ పార్కులో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ బహిరంగ సభకు సిఐటియు ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి వి రాఘవులు పాల్గొంటారని తెలిపారు. సిఐటియు అఖిలభారత అధ్యక్షులు డాక్టర్ కె హేమలత, సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు , పాలడుగు భాస్కర్, తదితర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. 1970 నుండి నేటి వరకు సిఐటియు కార్మిక వర్గాన్ని ఒకే వర్గంగా ఏకం చేస్తోంది. కార్మికుల హక్కులకై ఐక్య పోరాటాలను నిర్వహిస్తోందన్నారు. నయా ఉదారవాద మరియు మత విధానాలు దూకుడుగా అమలు చేయబడుతున్న ఈ కాలంలో కార్మిక వర్గాన్ని మరింత ఐక్యపరిచి మరిన్ని పోరాటాలకి పదును పెట్టడానికి తగిన వేదిక రాష్ట్ర 5వ మహాసభలు వేదిక కాబోతున్నాయన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాల కారణంగా, కార్పొరేట్ సంస్థలు, పారిశ్రామికవేత్తలు మాత్రమే ప్రయోజనం పొందుతున్నాయన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, వేలాది మంది ఉద్యోగులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, సాధారణ ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్లను తెచ్చింది. ప్రజలకు, రైతులకు నష్టదాయకమైన విద్యుత్ సవరణ బిల్లును తీసుకొచ్చిందన్నారు. దేశ సహజ వనరులను కొద్ది మంది కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకిస్తూ మరిన్ని సమరశీల పోరాటాలకు కార్మికవర్గాన్ని సన్నద్ధం చేయాల్సి ఉన్నది. సోషలిజం– ప్రజాస్వామ్యం, కార్మిక వర్గ విస్తృత పోరాటం అనే నినాదంతో ముందుకు సాగుతున్న సిఐటియు రాష్ట్ర మహాసభలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొంకట చంద్రయ్య, రాచపల్లి శంకర్, రత్నాకర్, చిరంజీవి,ప్రశాంత్, మొగిలి మహేష్,పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం



కరీంనగర్/ఇల్లందకుంట/డిసెంబర్ 03 /అక్షరం న్యూస్:
అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తహశీల్దార్ ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవం కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న అనిల్ కుమార్ ను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి



కరీంనగర్/జమ్మికుంట/డిసెంబర్ 03/అక్షరం న్యూస్:
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా పాలన రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లాలో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి హుస్నాబాద్ పట్టణంలో పాల్గొన్న సందర్భంగా జమ్మికుంట పట్టణ సీనియర్ నాయకులు దేశిని కోటి , మాజీ ఎస్సీ కార్పొరేషన్ నెంబర్ దొంత రమేష్, లు కలిసి నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సీఎం దృష్టికి తీసుకెళ్లినట్టు వారు తెలిపారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన సిఐ సుబ్బారెడ్డి



ఓదెల / పెద్దపల్లి డిసెంబర్ 03(అక్షరం న్యూస్)
ఓదెల మండలంలోని సాధారణ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బుధవారం నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు అందరూ కృషి చేయాలని ప్రతి నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా నాయకులు ప్రజాప్రతితులు నామినేషన్ వేసే ప్రక్రియను సజావుగా సాగేందుకు సహకరించాలని ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద పోలీసుల నిఘా ఉంటుందని ఎవరైనా ఎలాంటి సమస్యలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోబడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐతో పాటు ఎస్ఐడికొండ రమేష్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## సర్పంచ్‌కి 23 నామినేషన్లు వార్డ్ మెంబర్‌కు 57 నామినేషన్లు



ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 03(అక్షరం న్యూస్)
సాధారణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ బుధవారం 6 క్లస్టర్లు లో మొదలు కాగా ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన నామినేషన్ల ప్రక్రియలు భాగంగా సర్పంచ్ కి 23 నామినేషన్లు మరియు వార్డ్ మెంబర్ కు 57 నామినేషన్లు వచ్చినట్టు అధికారులు తెలిపారు క్లస్టర్ల వారిగా చూసుకుంటే కొలనూరు క్లస్టర్లో నాలుగు నామినేషన్లు సర్పంచ్ కి 12 నామినేషన్లు వార్డ్ మెంబర్ .. కనగర్తి క్లస్టర్లో నాలుగు సర్పంచికి 13 వార్డ్ మెంబర్ కు. పోత్కపల్లి క్లస్టర్లో ఆరు నామినేషన్లు సర్పంచ్ కి 14 నామినేషన్లు వార్డ్ మెంబర్ కు ఓదెల క్లస్టర్లో. 5 సర్పంచ్ కి 4 వార్డ్ మెంబర్ కు. కొమిర. క్లస్టర్లో 2 సర్పంచ్ కి 7 వార్డ్ మెంబర్ కు. బాయమ్మపల్లి క్లస్టర్లో. రెండు సర్పంచ్ కి 7 వార్డ్ మెంబర్ కు నామినేషన్లు కంప్లీట్ అయినట్టు ఎంపీడీవో తిరుపతి తెలిపారు మొత్తం 23 సర్పంచ్ కి 57 వార్డ్ మెంబర్లకు నామినేషన్లు పూర్తయినట్టు తెలియజేశారు.



## రఘునాథపల్లి 13వ వార్డు సభ్యురాలిగా పల్లపు రాధ ఏకగ్రీవం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 03:
రఘునాథపల్లి లో మొదటి విడతలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 13 వ వార్డు సభ్యురాలిగా పల్లపు రాధమురళి ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవం ఫలితాలు ప్రకటించే కమ్యూనిటీ హాల్ వద్ద స్టేషన్ ఏరియా ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై అభినందనలు తెలిపారు, అలాగే కమ్యూనిటీ హాల్ నుండి బొడ్రాయి గుండా స్టేషన్ ఏరియా వరకు కలిసికట్టుగా వెళ్ళారు. 13వ వార్డు సభ్యులుగా ప్రతీసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఆనవాయితీ, ఇక్కడి ప్రజలు పల్లపు రాధ నుప్రజలు ఉప సర్పంచ్ గా చేయాలని 12, 13 మరియు 14 వ వార్డు ప్రజలు డిమాండ్ చేశారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో



ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 03(అక్షరం న్యూస్)
ఓదెల మండలంలోని 6 క్లస్టర్లు లో నామినేషన్ కేంద్రాలను బుధవార ఎంపీ ఓ ఎండి షబీర్. పాష. ఈ సందర్భంగా నామినేషన్ ప్రక్రియను పరిశీలించి రిటర్నింగ్ అధికారులకు పను సూచనలు చేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో తిరుపతి మాట్లాడుతూ నామినేషన్ వేసే ప్రతి వ్యక్తి వెంట ఇద్దరు వ్యక్తులనే అనుమతించాలని నామినేషన్ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే ఆన్లైన్ చేయాలని అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు

## రఘునాథపల్లి మండలంలో ఐదు జీపిలు ఏకగ్రీవం



జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 03:
మండలంలోని ఐదు గ్రామాల్లో సర్పంచుల స్థానాలకు ఒక్కో నామినేషన్ దాఖలు కాగా వారి నామినేషన్లు చెల్లుబాటు కావడంతో ఏకగ్రీవంగా ఎన్నిక లాంఛనప్రాయమైంది. ఏకగ్రీవంగా ఎన్నికైన వాటిలో 1) రామన్నగూడెం సర్పంచ్ అభ్యర్థిగావాకిటి అలివేలు,2) వెల్ది, సర్పంచ్ అభ్యర్థిగా సింగిరెడ్డి సునీత,3)సోమయ్య కుంటతండా సర్పంచ్ అభ్యర్థిగా కేతావత్ ఈర్య నాయక్,4) అయ్యవారిగూడెం సర్పంచ్ అభ్యర్థిగా పార్నంది సునీత,5) పడమటి గూడెం సర్పంచ్ అభ్యర్థిగా ఉడుముల బాలశౌరెడ్డిలు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులు మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి తమ వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారన్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెద్దపల్లి బార్ అసోసియేషన్‌లో సంచలన నిర్ణయం

- ప్రెసిడెంట్ లకిడి భాస్కర్‌కు సంవత్సరం పాటు సస్పెన్షన



పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ 03 అక్షరం న్యూస్‌బీ
పెద్దపల్లి జిల్లా బార్ అసోసియేషన్‌లో నిర్వహించిన అత్యవసర ఎగ్జిక్యూటివ్ కమిటీ (%జుజ%) సమావేశంలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. అసోసియేషన్ ప్రెసిడెంట్/మెంబర్ శ్రీ లకిడి భాస్కర్ ప్రవర్తనపై పలువురు ఎగ్జిక్యూట్ మెంబర్లు సభ్యులు మరియు అసోసియేషన్ సభ్యులు వ్యక్తం చేసిన అభ్యంతరాల నేపథ్యంలో, కమిటీ అత్యవసరంగా సమావేశమైంది. తేదీ 02-12-2025 న సమర్పించబడిన మెజారిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు సభ్యుల వినతి పత్రంపై ఈ రోజు (03-12-2025) జరిగిన %జుజ% సమావేశంలో విస్తృతంగా చర్చించారు. అనంతరం, హాజరైన %జుజ% సభ్యులు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకొని, శ్రీ లకిడి భాస్కర్ గారిని ఒక సంవత్సరం పాటు పెద్దపల్లి బార్ అసోసియేషన్ సభ్యత్వం నుండి సస్పెండ్ చేయాలని తీర్మానించారు. అంతేకాకుండా, ఆయనకు %హాష్ట్రశీష ఝుబంవ% నోటీసు జారీ చేసి వివరణ కోరాలని కమిటీ నిర్ణయించింది. అసోసియేషన్ భవిష్యత్ నిర్వహణలో అంతరాయం కలగకుండా ఉండేందుకు, ప్రస్తుత వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్ కి అదనపు ప్రెసిడెంట్ బాధ్యతలను అప్పగిస్తూ కమిటీ మరో ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ నిర్ణయాలను అధ్యక్ష కార్యదర్శులు ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్, కే. శ్రీనివాస్ పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించారు.

# గత పాలకుల్లాగా మేం హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేయం





- ఎన్ని నిధులైనా ఖర్చు చేసి హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం.
- గౌరెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి రైతంగానికి నీళ్లు అందిస్తాం.
- గ్రామాలను అభివృద్ధి చేసే సర్పంచులను ఎన్నుకోండి.
- సీఎం రేవంత్ రెడ్డి.

హుస్నాబాద్/సిద్దిపేట డిసెంబర్ 03(అక్షరం న్యూస్)

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ సభ ప్రాంగణానికి చేరుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ ఘన స్వాగతం పలికారు. అనంతరం 44.12 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ కి ,58.91 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో హుస్నాబాద్ టూ అక్కన్నపేట వరకు 4 లేన్ హమ్ రోడ్డుకు,20 కోట్ల రూపాయల వ్యయంతో హుస్నాబాద్ మున్సిపాలిటీ పలు అభివృధి కార్యక్రమాలకు,45.15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఏటీసీ (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) కు,8.5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో అధునాతన డ్రైవింగ్ ట్రాక్ తో కూడిన ఆర్టీఏ కార్యాలయానికి,86 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో రాజీవ్ రహదారి నుండి కొత్తపల్లి , హుస్నాబాద్ వరకు 4 లేన్ రోడ్డుకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అదేవిధంగాహుస్నాబాద్ నుండి హైదరాబాద్ కి ఎక్స్ ప్రెస్ బస్సు కు జెండా ఊపి ప్రారంభించారు . అనంతరం సభా వద్దకు చేరుకొని మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షత వహిస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ హుస్నాబాద్ కి ఇచ్చినందుకు , ఏటీసీ,250 పడకల ఆసుపత్రి, ఎల్లమ్మ చెరువు అభివృద్ధి, నాలుగు లైన్ ల రోడ్డు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.రెండు సంవత్సరాల క్రితం ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడింది.ఇదే గ్రౌండ్ లో ప్రియాంక గాంధీ గారి సభ కి వచ్చారని తెలిపారు.హుస్నాబాద్ గ్రామీణ ప్రాంతం విద్యా వ్యాప్తికి మరిన్ని మౌలిక వసతులు కల్పించండి..ఇక్కడ పాడి పశు సంపద అధికంగా ఉంటుంది.. రైతులకు వ్యవసాయం పాల ఉత్పత్తి మీదనే ఆధారపడతారని అన్నారు.హుస్నాబాద్ పట్టణం నాలుగు జిల్లాలకు మధ్యలో ఉంది.. హుస్నాబాద్ కి రింగ్ రోడ్డు ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరారు.గౌరవెల్లి ప్రాజెక్ట్ ఈ ప్రాంత రైతాంగానికి వర ప్రదాయిని గత 10 సంవత్సరాలుగా కుర్చీ వేసుకొని కడతామని ప్రగల్భాలు పలికారు అది అక్కడే ఉంది ప్రజా పాలన ప్రభుత్వం లోనే దానికి ముందు అడుగులు పడుతున్నాయని అన్నారు.మీ నేతృత్వంలో వచ్చే సీజన్ లో గౌరవెల్లి ప్రాజెక్ట్ ద్వారా ప్రతి పల్లెకు నీళ్ళు అందించేందుకు మీరు చేస్తున్న కృషికి ధన్యవాదాలు తెలిపారు.


-హుస్నాబాద్ బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ హుస్నాబాద్ ప్రాంతానికి ఒక ప్రత్యేకత ఉందని,సర్దార్ సర్వాయి పాపన్న నేతృత్వంలో బహుజన రాజ్యానికి పునాదులు వేసిన గడ్డ ఇది.తెలంగాణ రాష్ట్ర సాధనలో కరీంనగర్ ప్రజలు కీలక పాత్ర పోషించారు.అందుకే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని కరీంనగర్ వేదికగా సోనియమ్మ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని అన్నారు.అరవై ఏళ్ల కల నెరవేర్చిన సోనియమ్మను కలిసి తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు ఆహ్వానం అందించి ఇక్కడికి వచ్చా,మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ప్రధాని మోడీని కలిసి గ్లోబల్ సమ్మిట్ కు ఆహ్వానించి వచ్చా,డిసెంబర్ 3 కు ఒక ప్రత్యేకత ఉంది.మీ ఓటును ఆయుధంగా మార్చి దుర్మార్గ పాలనను అంతమొందించి ప్రజా పాలనను తీసుకొచ్చిన రోజు ఇది.తెలంగాణ కోసం శ్రీకాంత చారి అమరుడైన రోజు ఇది.శ్రీకాంతాచారి ఆశయ సాధనలో భాగంగా మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం.రెండున్నరేళ్లు పూర్తి చేసుకునే లోగా మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని అన్నారు.బీఆరెస్ పాలనలో లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కూలేశ్వరం అయింది.

కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కుచెదరలేదు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రైతులకు రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేసి రుణ విముక్తులను చేశాం.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 1 లక్ష 4 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చేశాం,రూ. 8 వేల కోట్లు ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కోసం ఖర్చు,ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశాం, లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులు అందించాం,పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం,దాదాపు 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు హుస్నాబాద్ కు సాగునీరు అందించే గండిపెల్లి, గౌరెల్లి ప్రాజక్టులను పూర్తి చేయలేదని అన్నారు.

గత పాలకులు ప్రచారం మొదలు పెట్టేందుకు సెంటిమెంట్ గా హుస్నాబాద్ ను ఉపయోగించుకున్నారు.గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లను అభివృద్ధి చేసుకున్నారు కానీ హుస్నాబాద్ ను అభివృద్ధి చేయలేదు.గత పాలకుల్లా మేం హుస్నాబాద్ ను నిర్లక్ష్యం చేయంఎన్ని నిధులైనా ఖర్చు చేసి హుస్నాబాద్ ను అభివృద్ధి చేస్తామని అన్నారు.గత పదేళ్లలో బీఆరెస్ పేదలకు ఒక్క డబుల్ బెడ్రూం ఇవ్వలేదు.పదేళ్లు ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉంటుంది.పదేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇండ్లు కట్టిస్తాం రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయి ఇవి మన గ్రామాల్లో వెలుగులు నింపే ఎన్నికలు.సర్పంచ్ ఎన్నికల్లో మంచివాళ్లని ఎన్నుకోండి మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి పనిచేసి అభివృద్ధి గ్రామాలను అభివృద్ధి చేసే వాళ్లను సర్పంచులుగా ఎన్నుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు ,కార్పొరేషన్ చైర్మన్లు , డీసీసీ అధ్యక్షులు ,పార్టీ ముఖ్య నేతలు, కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు







## మద్నూర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా ఉషా సంతోష్ మేస్త్రి

మద్నూర్ / డిసెంబర్ 03 (అక్షరం న్యూస్ – కామారెడ్డి)

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ మరియు స్థానిక మండల నాయకులతో కలిసి మద్నూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఉషా సంతోష్ మేస్త్రి గారిని ఎంపిక చేయడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరస్వార్ సాయిలు తెలిపారు. మద్నూర్ గ్రామ ప్రజలు ఉషా సంతోష్ మేస్త్రి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని ఎమ్మెల్యే గారు సూచించారు.కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి ఉషా సంతోష్ మేస్త్రి గారిని గెలిపిస్తే మద్నూర్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.గ్రామ సమస్యలు పరిష్కరించడమే గాక ఎల్లప్పుడూ నాకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి కావాల్సిన నిధులు మంజూరు చేయించుకుంటారని పేర్కొన్నారు. రాజకీయ, సామాజిక సమీకరణాల్లో భాగంగా అవకాశం దక్కని ఆశావాహులు ఎవరు కూడా నిరాశపడవద్దని.రాబోయే రోజుల్లో వారికి మంచి అవకాశాలు లభిస్తాయని భరోసా ఇచ్చారు. పార్టీ గెలుపు కోసం కష్టపడిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని, సముచిత స్థానం కల్పిస్తానని తెలిపారు.



## కంచనపల్లిలో సిపిఐ పార్టీ అభ్యర్థిని గెలిపించండి

జనగామ మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)డిసెంబర్ %వా%3 : మండలం కంచనపల్లి గ్రామంలో సిపిఐ పార్టీ తరుపున సర్పంచ్ అభ్యర్థిగా నిలుచున్నా వసుల డానియేలును గెలిపించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి, జనగామ మాజీ ఎమ్మెల్యే,సిహెచ్ రాజారెడ్డి ప్రజలను కోరారు. బుధవారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కావ టి యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ జిల్లా కార్య దర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి హాజరై మాట్లాడుతూ... కంచనపల్లి గ్రామంలో గతంలో కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప,ఎన్నో ఏళ్ల నుండి బిఆర్ ఎస్,కాంగ్రెస్ పార్టీల సర్పంచ్ ఉన్న కంచనపల్లి గ్రామం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు, సిపిఐ పార్టీ తరుపున నిలబడ్డ సర్పంచ్,వార్డు సభ్యులను గెలిపించాలని అయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్ర మంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న,ఆకుల శ్రీనివాసు,గొంగళ్ళ మహేందర్, సుధాకర్,ఏలియా,గుండు మహేందర్,నాల్కపల్లి దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులు

- అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.



పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 3 అక్షరం న్యూస్‌బీ

నవంబర్ 27 నుండి డిసెంబర్ 1 వరకు ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో నిర్వహించిన 28వ ఒకినావా మార్షల్ ఆర్ట్స్ జాతీయ ఛాంపియన్షిప్ లో తెలంగాణ నుండి పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వేదవ్యాస హై స్కూల్ విద్యార్థులు 17 మంది కటా మరియు స్పారింగ్ లో పాల్గొనగ అండర్ నైన్ ఇయర్స్ బాలికల విభాగంలో వినూత్న గోల్డ్ మెడల్ సాధించగా రిత్విక, ధనస్విని, సాత్వికలు సిల్వర్ మెడల్, అనీహశ్రీ, శివాన్విత, మౌనవిక లు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. అలాగే బాలుర అండర్ నైన్ ఇయర్స్ స్పారింగ్ లో మోక్షిత్ గోల్డ్ మెడల్ సాధించగా హిమాన్ష సిల్వర్ మెడల్, అశు తోష్ రామ్, రియాన్ష ,అఖిల్ ప్రీతం ,హన్షిత్ బ్రాంజ్ మెడల్ సాధించారు. అండర్ 17 ఇయర్స్ స్పారింగ్ విభాగంలో నిహారిక గోల్డ్ మెడల్ సాధించగా శరణ్య సిల్వర్ మెడల్ ,అండర్ 19 ఇయర్స్ బాలికల విభాగంలో చందన సిల్వర్ మెడల్ సాధించగా అండర్ 14 బాలుర విభాగంలో చరణ్ తేజ్ బ్రాంజ్ మెడల్ సాధించారు. వీరిని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష గారు వారి చాంబర్లో అభినందించారు. విద్యార్థి దశలో కరాటే శిక్షణ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇన్స్ట్రక్టర్ కలువల రమేష్, పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ ,డైరెక్టర్ దివాకర్ మరియు జూపాక సౌమ్య, ప్రిన్సిపల్ సదయ్య ,గ్రాండ్ మాస్టర్ మొండయ్య, డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సంపత్ కుమార్ లు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

- కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి వేడుకలో గుండేటి ఐలయ్య యాదవ్



పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 03 అక్షరం న్యూస్

తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి 16వ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ వారి ఫోటోకి పూలమాల వేసి ,కోవత్తులతో ఘనంగా నివాళులర్పించారు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన త్యాగధనులు ఎందరో అని, మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడైన కాసోజు శ్రీకాంతచారి మరణం యావత్ దేశాన్ని ఆలోచింపజేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు ఈకార్యక్రమంలో సబ్బెడ చంద్రకళ, గోగుల రాజిరెడ్డి డా.మంద భాస్కర్ యాదవ్, తాడూరి శ్రీమన్ దామ సదయ్య సిలివేరి సుధాకర్ బోర్ల ధనంజయ్ తీట్ల మల్లేశం ములుగురి నర్సయ్య చంటి నరసక్క ఎండి ఖతిజ గడ్డం లక్ష్మి పద్మ తదితరులు పాల్గొన్నారు

## అంగవైకల్యం శారీరకమే కానీ మానసికం కాదు

- అదనపు కలెక్టర్ డి. వేణు
- పట్టుదలతో అంగవైకల్యాన్ని జయించాలి
- అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం లో పాల్గొన్నఅదనపు రెవిన్యూ కలెక్టర్




పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ -03 అక్షరం న్యూస్

అంగవైకల్యం శారీరకమే కానీ మానసికం కాదు అని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.

బుధవారం జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలో అదనపు కలెక్టర్ డి. వేణు పాల్గొన్నారు.

అదనపు రెవిన్యూ కలెక్టర్ డి.వేణుమాట్లాడుతూలిలి దివ్యాంగులు మనోధైర్యంతో జీవితంలో ఉన్నత శిఖరాలు సాధించే దిశగా పనిచేయాలని, జీవితంలో ఎదిగేందుకు అంగవైకల్యం అడ్డం కావద్దని, పట్టుదలతో, ఆత్మస్థైర్యంతో అంగవైకల్యాన్ని జయించాలని, దానికి అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని, అన్ని రంగాలలో రిజర్వేషన్లు, వసతులను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, దివ్యాంగులకు న్యాయపరమైన సహాయం అందించేందుకు జిల్లా లీగల్ సెల్ అథారిటీని ఉపయోగించుకుని న్యాయ సహాయం పొందాలని, ప్రతి దివ్యాంగులు సదరం క్యాంప్ హాజరై క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.దివ్యాంగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మానసికంగా దివ్యాంగులు అనే భావన నుంచి దూరంగా ఉండాలని, సామాన్యులతో పాటు అన్ని రంగాలలో విజయం సాధిస్తున్నారని, ప్రపంచ అందుల క్రికెట్ కప్ పోటీలలో విజయం సాధించి భారతదేశానికి ప్రపంచ క్రికెట్ కప్ అందించారని, పారాలింపిక్ ఒలంపిక్స్ క్రీడలలో కూడా రాణిస్తున్నారని అన్నారు.దివ్యాంగులు ఏకాగ్రతతో ఓపికతో పనులు సాధించే దిశగా కృషి చేయాలని విఫలం చెందితే నిరాశ చెందకుండా మళ్లీ కృషి చేయాలని తెలిపారు.లోపాన్ని మరిచి పట్టుదలతో దివ్యాంగులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని , పట్టుదలతో ఉండాలని ఎవరికి తీసుపోకుండా మంచి నైపుణ్యంతో దివ్యాంగులు ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ డిఫెన్స్ లీగల్ లీడ్, ఎన్. శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్, భాను ,జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ ,డి.ఎం హెచ్. ఓ. డాక్టర్ వాణిశ్రీ, అడిషనల్ డిఆర్డిఏ శ్రీనివాస్, సూపర్ండెంట్ రాజయ్య, ఎఫ్ ఆర్ ఓ స్వర్ణ లత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- బీజేఫ్ వర్కింగ్ రాష్ట్ర అధ్యక్షులు కోల శ్రీనివాస్
- డీజేఎఫ్(డబ్ల్యు) ఆధ్వర్యంలో
- రాష్ట్రవ్యాప్త ఆందోళన
- పెద్దపల్లి జిల్లాకలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి బండి ప్రకాష్ కు వినతి



,పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 3 అక్షరం న్యూస్

రాష్ట్రవ్యాప్తంగా వివిధ పత్రికలు టీవీ ఛానల్ లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిజే ఎఫ్ వర్కింగ్ రాష్ట్ర అధ్యక్షులు కోల శ్రీనివాస రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.డి జే ఎఫ్ వర్కింగ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పెద్ద పెల్లి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి బండి ప్రకాష్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా డీజే ఎఫ్ వర్కింగ్ రాష్ట్ర అధ్యక్షులు కోల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో,చానలల్లో రిపోర్టర్లుగా ఉంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారన్నారు.అందులో చాలామంది పేదరికంతో ఉన్న కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయని,కనీసం సొంత ఇల్లు లేక కిరాయి ఇళ్లలో ఉంటూ ఆర్థిక ఇబ్బందులతో జర్నలిస్టులు సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.సొంత ఇల్లు లేని జర్నలిస్టులకు అద్దె చెల్లించడం భారంగా మారిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని,ఇండ్ల స్థలాలు అందిస్తామని హామీ ఇచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జిల్లాలో అర్హులైన జర్నలిస్టులను గుర్తించి వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ కమిటీ పిఆర్ఓ మామిడి స్వామి, రాష్ట్ర కార్యదర్శి బందెల రాజశేఖర్, టీజేఎఫ్ వర్కింగ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు వోడ్నాల లత,ప్రధాన కార్యదర్శి కన్నూరి జేష్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్,,బడికెల కృష్ణ,వోడ్నాల తిరుపతి,రాజకుమార్,ప్రచార కార్యదర్శి మాదాసి శ్రావణ్ కుమార్,ఎం.లక్ష్మణ్,అసంపల్లి స్వామి,షకీల్,తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు దేవుడే కాదు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం

- దివ్యాంగుల భద్రత సంక్షేమం సముద్ధరణకు కెసిఆర్ విశేష ప్రాధాన్యత
- డిసెంబర్ 3 ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించక పోవడం శోచనీయం
- వికలాంగుల అంటే ఇంత నిర్లక్ష్యమా మాజీ మంత్రి కొప్పుల



పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 03 అక్షరం న్యూస్

డిసెంబర్ 3 ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించు కోవడంపైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారు విచారం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన ప్రెస్ నోట్ విడుదల చేసారు తెలంగాణ రాష్ట్రం అవతరించిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం దివ్యాంగులకు అన్ని రకాలుగా భరోసానిస్తున్నది అన్నారు దివ్యాంగుల భద్రత, సంక్షేమం, సముద్ధరణకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ విశేష ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు కెసిఆర్ అన్ని వర్గాల వారితో పాటు దివ్యాంగుల సంక్షేమంలో కూడా దేశంలో తెలంగాణ రాష్ట్రమే అగ్రగామిగా నిలపాలని వికలాంగులు అనే పదాన్ని నిషేధించి దివ్యాంగులు అని గౌరవంగా పిలుస్తు, వారిలో ఆత్మగౌరవాన్ని మరింత పెంచారు కేసీఆర్ ప్రభుత్వంలో దివ్యాంగులు ఆత్మగౌరవంతో బ్రతికేలా వారి అభ్యున్నతి కోసం అనేక పథకాలను తీసుకొచ్చారని అన్నారు రాష్ట్రంలో సుమారు 5 లక్షల మందికి పింఛన్లు ఇస్తూ ఇందుకు ఏటా 18 వందల కోట్లు ఖర్చు చేసింది మానవ సేవనే మాధవసేవ అని మనసారా భావిస్తూ దివ్యాంగులకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్లుగా భావించింది కెసిఆర్ ప్రభుత్వం అని అన్నారు తానే ఆ శాఖకు మంత్రిగా బాధ్యతలు నిర్వహించారని, కేసీఆర్ ఆనాడు మానవత్వంతో కూడిన పరిపాలన అందించారన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగుల పింఛన్ రూ.500 నుంచి రూ.1500లకు పెంచారు. రెండోసారి అధికారాన్ని చేపట్టిన తర్వాత 3016 చేశారు. 2023 జూలై నుంచి మరో రూ.1000 పెంచి రూ.4016 చేశారన్నారు దివ్యాంగులకు అత్యధికంగా రూ.4016 పెన్షన్ ఇవ్వడం ద్వారా బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ఒక ఆసరా పెన్షన్ ద్వారానే దాదాపు రూ. 10 వేల కోట్లు అందించారని దివ్యాంగుల సంక్షేమం విషయం లో కెసిఆర్ ప్రభుత్వం ఉదారత చాటిందని. దివ్యాంగులను సకలాంగులు పెండ్లి చేసుకుంటే ప్రోత్సాహకంగా 50 వేల నుండి లక్ష రూపాయలు అందించడంతోపాటు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ సాయం ఇస్తున్నది గతంలో ప్రోత్సాహకంగా రూ.50 వేలు ఇచ్చేవారు దాన్ని రూ.లక్షకు పెంచింది. ఉద్యోగాలలో కూడా దివ్యాంగులకు 2%రిజర్వేషన్లు ఇస్తూ, అభివృద్ధి, సంక్షేమ పథకాలలో రిజర్వేషన్లను 3% నుంచి 5% పెంచి, డబుల్ బెడ్ రూం ఇండ్లలో 5% కేటాయించింది కేసీఆర్ ప్రవేశపెట్టిన దళితబంధు పథకం దివ్యాంగులకు భరోసానిస్తున్నది.

రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కింద తొలివిడుతలో 38,640 అర్హతలను గుర్తించిందని గుర్తు చేశారు స్కూటీలు, లాప్టాప్ లు, స్మార్ట్ ఫోన్ లు, అంధులకు స్మార్ట్ కేన్స్, డే కేర్ సెంటర్లు, స్కాలర్షిప్ లు, గాయకులు, కవులు, రచయితలు, క్రీడాకారులు విభాగంలో అందరినీ ప్రోత్సాహించడం జరిగిందని అలాగే దివ్యాంగుల కార్పొరేషన్ ద్వారా అనేకమందికి సహాయ ఉపకరణాలు ఉచితంగా అందించామని తెలిపారు 21 ఏండ్ల నుంచి 55 ఏళ్ల లోపు వయసు వారికి స్వయం ఉపాధి, ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించుకోవడానికి స్టడీ సరిల్, 50 శాతం రాయితీతో బస్ పాసులు వికలాంగులకు స్కూటీ లు ఇవ్వడానికి పీజీ ఉండేది కానీ, చదువుకునే విద్యార్థులను ప్రోత్సాహం విధించడానికి, దాన్ని ఇంటర్మీడియట్ కు నిబంధనలు సడలించడం జరిగింది అన్నారు మానసిక దివ్యాంగుల ఆశ్రమాలకు మరింత చేయూతనివ్వడం, వసతిగృహాల నిర్వహణను మరింత మెరుగుపర్చడం జరిగిందని గ్రామాల్లో చదువుకోని వికలాంగులకు 50 వేలు నుంచి లక్ష రూపాయల ప్రోత్సాహకాలు అందించి వారి కాళ్ళపై నిలదొక్కుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు బిఆర్ఎస్ ప్రభుత్వంలో వికలాంగుల దినోత్సవాన్ని గొప్పగా నిర్వహించి, గాయకులు, కవులు, రచయితలు, క్రీడాకారులు విభాగంలో అందరినీ ప్రోత్సాహించడం జరిగిందని గుర్తు చేశారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వికలాంగుల అంటే పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు .

డిసెంబర్ 3న ప్రపంచ వికలాంగులకు దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించక పోవడం విచారకరం అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానాల్లో 6 వేల పింఛను ఇస్తామని, చెప్పి వికలాంగులను మోసం చేసిన ప్రభుత్వం అని ఆవేదన వ్యక్తం చేశారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ వర్గాన్ని కూడా వదల్లేదు వీరికి దేవుడు అన్యాయం చేసిండంటే, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కనీసం కాళ్ళు, చేతులు, కళ్ళు, లేని వారిని ఆదరించని ప్రభుత్వం రాష్ట్రంలో ఉండడం చాలా బాధాకరమని, ఈ రాష్ట్రంలో నడుస్తున్నది అంద ప్రభుత్వం అని వారు తెలిపారు అధికారం కోసం దివ్యాంగులకు రూ.6 వేల ఫించను, ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, బాక్లాగ్ ఉద్యోగాల భర్తీ లాంటివి ఆశ చూపి రెండేళ్లు అవుతున్నా దానిని అమలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం బీఆర్ఎస్ పార్టీ దివ్యాంగుల హక్కుల కోసం నిరంతరం నినదిస్తుందని, సమస్యల పరిష్కారానికి వారి వెంట నడుస్తుందని భరోసా ఇస్తున్నాం అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు.

### తెలంగాణ థర్మల్ ప్లాంట్లో ఫైర్ స్టేషన్ ప్రారంభించిన

# సిఐఎస్ఎఫ్ ఐజి.. ఆహ్లాదంగా జరిగిన సైనిక్ సమ్మేళనం










జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 3 పెద్దపల్లి జిల్లా

అక్షర న్యూస్ సిఐఎస్ఎఫ్ సౌత్ జోన్

ఇన్స్పెక్టర్ జనరల్ ఎస్ ఆర్ శరవనన్ రెండో రోజు పర్యటనలో భాగంగా బుధవారం రామగుండం తెలంగాణ పరిధిలోని వివిధ డ్యూటీ పోస్టులను సందర్శించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, పరికరాల వినియోగం, ఆపరేషనల్ సిద్ధతను సమీక్షించి, సిఐఎస్ఎఫ్ బలగాలు ఇన్స్టాలేషన్ భద్రతను అత్యున్నత స్థాయిలో నిర్వహిస్తున్న తీరు ప్రశంసించారు.ఆయన ముందుగా తెలంగాణ ప్లాంట్ను సందర్శించి, అక్కడి భద్రతా విభాగం, కంట్రోల్ రూమ్, చెక్పోస్టులను పరిశీలించారు. అనంతరం యాష్పండు కుందనపల్లి యాష్ పాండ్ రిజర్వాయర్, వివిధ చెక్పోస్టులు, కీలక భద్రతా ప్రాంతాలు కూడా పరిశీలించారు.

తర్వాత, తెలంగాణ థర్మల్ ప్లాంట్లో కొత్తగా ఏర్పాటు చేసిన ఫైర్ స్టేషన్ను ప్రారంభించి, సిబ్బంది పనితీరును అభినందించారు. అనంతరం తెలంగాణ కాంప్లెక్స్లో సిఐఎస్ఎఫ్ జవాన్ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సైనిక సమ్మేళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జవాన్ల నుంచి సూచనలు అభిప్రాయాలు సలహాలు తీసుకున్నారు. వారికి తగిన సమాధానం చెబుతూ పనితీరుపై వివరించారు. కాంప్లెక్స్లో మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన సందేశాన్ని అందించారు. ఈ పర్యటన యూనిట్ భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేయడంలో కీలకంగా నిలిచింది. సిఐఎస్ఎఫ్ జవాన్లతో కలిసి ఆయన భోజనం చేశారు.ఈ కార్యక్రమాలు మొత్తానికి యూనిట్ కమాండెంట్ సీనియర్ కమాండెంట్ అరవింద్ కుమార్, డిప్యూటీ కమాండెంట్ ఎస్.ఏ. రాజు, డిప్యూటీ కమాండెంట్ ఓ.వి.కె. శాస్త్రి తదితర అధికారులు పాల్గొన్నారు.

## నామినేషన్ శుభఘడియల కోసం..
## పురోహితుల వద్ద కు...




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -03(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలలో బరిలో నిలిచే అభ్యర్థులు. బుధవారం నుండి మూడో విడత ప్రారంభం ఐనా నామినేషన్ లు కొద్దీ మంది మాత్రమే నామినేషన్ వేశారు.ఎన్నికల అధ్యాయంలో . క్యాడర్ నుంచి లీడర్ వరకు అందరిలోనూ ఒకటే టెన్షన్. నామినేషన్ దాఖలు చేయడానికి సుముహూర్తం ఎప్పుడు అని ఆరాలు తీయడం మొదలైంది. కొందరు ఇప్పటికే శుభ ముహూర్తం నిశ్చయించుకోగా, మరికొందరు పురోహితుల దగ్గరికి క్యూ కట్టి. ముహూర్త బలంతో ప్రత్యర్థి చిత్తవ్వాలని, రికార్డు మెజారిటీ సిద్ధించాలని కోరుతూ బలమైన యోగంతో కూడుకున్న ముహూర్తం ఖరారు చేయాల్సిందిగా పండితులను ఆశ్రయించారు కారణం రాశి నక్షత్రాల ఆధారంగా : నామినేషన్లు వేసేందుకు శుభఘడియలు అభ్యర్థుల రాశి, నక్షత్రాల ఆధారంగా నిర్ణయించబడతాయని అభ్యర్థులందరికీ ఒకే రకమైన ముహూర్తాలు ఉండక పోవడం. వారి నక్షత్రాలను ముహూర్తాలను అనుసరించి శుభ ఘడియల్లో నామినేషన్ వేయాలని నిర్ణయం తీసుకోవడం తో వారికీ అనుకూల మైన సమయం లో నామినేషన్ వేయడానికి సిద్ధమయ్యారు

## సర్పంచ్ బరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 03 అక్షరం న్యూస్:

రామగిరి మండలంలో రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,తెలంగాణ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఏకిగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రొడ్డ బాపు తెలిపారు. నాగేపల్లి - తీగల శ్రీలత సది , పన్నూర్ - చిందం మహేష్ , రత్నాపూర్ - మట్ట రాజ్ కుమార్, బేగంపేట్ - దాసరి శివ, నవాబ్‌పేట్ -రొడ్డ మౌనిక సతీష్ కుమార్, లద్నాపూర్ - వనం రామచంద్రావు , ఆదివారంపేట - కన్నూరి నర్సింగరావు , లొంక కేసారం - వీరగోని రమాదేవి శ్రీనివాస్, కలవచర్ల - ఒర్రె స్వరూప సదయ్య, బుధవారం పేట - కన్నూరి ఒదలు, సుందిళ్ల ముస్కాల నరేందర్ రెడ్డి, రాజాపూర్- పుల్లెల భాగ్య కొమురయ్య లను ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ఎంపికయ్యారు.

## సీఎం హిందూ దేవి దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై బీజేపీ నాయకులు నిరసన



మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 3/అక్షరం న్యూస్:-

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవి, దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై కేసముద్రం మండల శాఖ తీవ్రంగా స్పందించింది. ఈ సందర్భంగా మండల శాఖ తరపున జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని స్థానిక జ్యోతిబాపూలే సెంటర్ వద్ద చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు పొదిలి నరసింహారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి హిందువులపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఆయన పరిస్థితి ఏమైందో తెలంగాణ ప్రజలు ఏ విధమైన గుణపాఠం చెప్పారో మీకు కూడా అదే విధమైన గుణపాటాన్ని చెపుతారని ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు మరెవరైనా హిందువులపై చేస్తే పరిస్థితి తీవ్రంగా ఉంటుందని హిందూ సమాజం దీన్ని ఉపేక్షించదని హిందూ సమాజం ఏకమై ఇలాంటి వారికి తగిన గుణపాఠం నేర్పాలని తెలియజేశారు. మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని ముఖ్యమంత్రి వెంటనే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని తన తప్పిదాన్ని తెలుసుకొని హిందూ దేవతల శరణుకోరాలని ఈ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించు కున్నట్టు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు బోగోది నాగేశ్వరా చారి,సవీణ్, సుధాకర్ రెడ్డి,భువనగిరి ఉపేందర్, సింగంశెట్టి మధుకర్,చంద్రకళ, అనిల్, వీరన్న, ప్రభాకర్ రెడ్డి, వరుణ్, బాలాజీ, వెంకన్న, చక్రధర్, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపోరు వేళ డైలాగ్‌లు, పాటలతో చైతన్య కార్యక్రమాలు

- సమర్థుడిని సర్పంచ్?గా ఎన్నుకోవాలని ప్రచారం - సోషల్? మీడియాలో ఆసక్తికరమైన డైలాగులు
- 'లూటీ కాదు, డ్యూటీ చేసేటోడు సర్పంచ్' - సోషల్? మీడియాలో పేలుతున్న డైలాగులు


రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -03(అక్షరం న్యూస్ )

డిజిటల్ దండెత్తింది: సోషల్ మీడియాలో : సర్పంచి ఎన్నికల నామినేషన్ల ఘట్టం ప్రారంభం తోనే, పల్లె పోరు కాస్త డిజిటల్ వేదికపైకి మారింది. ప్రలోభాలకు లొంగకుండా, తమ గ్రామ ప్రథమ పౌరుడిగా సమర్థుడైన నాయకుడిని ఎన్నుకోవాలనే లక్ష్యంతో యువత సామాజిక మాధ్యమాలను అస్త్రాలుగా మలుచుకున్నారు

### పదునైన డైలాగ్‌లు

ఓటు విలువను, సర్పంచి బాధ్యతను తెలియజేసేలా శక్తివంతమైన, సూటిపోటి మాటలతో కూడిన డైలాగులు సోషల్ మీడియాలో 'ట్రెండింగ్' అవుతున్నాయి. ఇవి కేవలం సరదా పోస్టులు కాకుండా, గ్రామాభివృద్ధిపై పల్లె ప్రజల చిరకాల ఆకాంక్షను ప్రతిబింబిస్తున్నాయి

"ఊరిని లూటీ చేసేటోడు కాదు %-% ఊరికోసం




డ్యూటీ చేసేటోడు సర్పంచి కావాలే"

"క్వార్టర్ బాటిల్ ఇచ్చేవాడిని కాదు %-% లేనోడి ఇంట్లో కరెంట్ మీటర్ పెట్టేవాన్ని ఎన్నుకోండి"

"ఊళ్లో డామినేట్ చేసే వాళ్ల టచ్‌లో ఉండేవాడు కాదు %-% ఊరి జనాలకు టచ్‌లో ఉండేవాడే సర్పంచి అంటే" ఈ డైలాగులు పాత రాజకీయాలకు, కొత్త తరం ఆశయాలకు మధ్య ఉన్న అంతరాన్ని స్పష్టం చేస్తున్నాయి

### చైతన్యపు జానపదాలు, రీల్స్ రచ్చ:

కేవలం నినాదాలు మాత్రమే కాదు, ఉత్తమ పాలకులను ఎన్నుకోవాలంటూ కొందరు యువకులు ఏకంగా పాటలు రాసి, పాడుతున్నారు. ఈ 'ఓటరు చైతన్య పాటలు' విపరీతంగా వైరల్ అవుతున్నాయిపాటల ఉదాహరణలు: 'రామనా చందనాలో వెన్నెలా %-% ఓటర్లకు వందనాలో వెన్నెలా. ఓట్ల పండుగొస్తుందే వెన్నెలో వెన్నెలా, జాగ్రత్తగా ఉండాలే, వెన్నెలో వెన్నెలా' అంటూ కనుగుల మల్లేశ్ రాసి, పాడిన పాట, అలాగే 'వందనమో వందనము నా తెలంగాణ జనులారా %-% సర్పంచి ఎన్నికలు వచ్చినవి జనులారా %-% మేలుకో నా పల్లె జనులారా' అంటూ వెంగళి లింగస్వామి గౌడ్ రూపొందించిన పాటలు ఓటర్లను ఆలోచింపజేసేలా ఉన్నాయియువతకు పిలుపు: 'ఖద్దరు బట్టల కరెన్సీ రాజకీయాలనొదిలెయ్యాలే%8%% యువకులు రాజ్యం ఏలాలే' అంటూ ఉత్తేజభరితమైన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్?తో కూడిన రీల్స్, షార్ట్స్ రూపొందిస్తున్నారు. ఒక్కసారి మోసపోతే ఐదేళ్లు కష్టాలు అనుభవించాల్సి వస్తుందని యువత హెచ్చరిస్తోంది

ఏది ఏమైనా సోషల్ మీడియా పోస్ట్ లు ఆలోచింప చేస్తున్నాయి

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన పెనుగొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాకా ఉపేందర్



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 3/అక్షరం న్యూస్ :-

కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిన పెనుగొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాక ఉపేందర్ గారు మరియు గుండెల వెంకన్న గారు. బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రమేష్ గారు, సర్పంచ్ అభ్యర్థి దుబాకుల వెంకన్న కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ మాచర్ల ప్రసాద్ ,మండల అబ్బయ్య,సంతోష్,నిమ్మల వెంకన్న,గుండెల రామన్న,ఉప్పలయ్య,సారయ్య,పుల్లారెడ్డి,కైలాసం , కరుణాకర్, కట్టయ్య, ఏ శ్రీను,దర్గయ్య పాల్గొనడం జరిగింది.

## సప్పిడి గుట్ట తండా గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా శ్రీనివాస్ నాయక్



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 3/అక్షరం న్యూస్ :-

కేసముద్రం స్టేషన్ లో గల టిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సప్పిడి గుట్ట తండా గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఝాటోత్ శ్రీనివాస్ నాయక్ ను పార్టీ ప్రకటించినది. గతంలో జాటోత్ శ్రీనివాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన కార్యకర్తలను ఆ పార్టీ నుండి 50 మంది కార్యకర్తలతో టిఆర్ఎస్ పార్టీలో చేరినారు. బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పార్టీ బలపరిచింది. కెసిఆర్ ప్రభుత్వంలో తండాలను గ్రామపంచాయతీ చేయడం తండాలో మన తండా మన రాజ్యం అనే నినాదంతోని తండాలను గ్రామపంచాయతీలు చేసి అభివృద్ధి పరచడం జరిగింది ఆ నినాదంతో ఆకర్షితునై మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ నాయకత్వంలో సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొంది తండాను తండా ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సేవలందిస్తానని అభ్యర్థి కార్యకర్తలకు అభయం ఇచ్చినారు ఏ రోజు కూడా పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి పార్టీని అభివృద్ధి పరుస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన బానోత్ శంకర్ నాయక్ మాజీ శాసనసభ్యులు మాజీ జెడ్పిటిసి సభ్యులు రావుల శ్రీనాథ్ రెడ్డి,వ్యవసాయం మార్కెట్ మాజీ చైర్మన్ నీలం దుర్గేష్ సుహాసిని,మండల పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ నజీర్ అహ్మద్ ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్ , టౌన్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, పి సంజీవ కొమ్ము రాహుల్ తదితరులు పాల్గొన్నారు టిఆర్ఎస్ పార్టీలో చేరిన కార్యకర్తలు. సోమ్లా, రాజు ,శీను ,మహేష్, బిచ్చ, కిషన్ ,నరేష్ ,రాగియా బోద్య నందు ,రమేష్ ,రాంచి, సురేష్ సుప్మ ,తదితరులు చేరినారు.

## గెలుపే లక్ష్యంగా ముందుకు..



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-03(అక్షరం న్యూస్)

గెలుపుకు ప్రతి ఓటు కూడా కీలకం కావడం, ఒక పార్టీ మద్దతుతో పోటీ చేస్తే గెలిచే అవకాశాలు తక్కువగా ఉండటంతో అభ్యర్థులు సొంత ఎజెండాతో ముందుకు సాగుతున్నారు. తాము సర్పంచ్ గా ఎన్నికైతే గ్రామానికి చేస్తారో హామీ ఇస్తున్నారు. ముస్తాబాద్ మండలం లో మూడో విడత నామినేషన్లకు బుధవారం ప్రారంభం కావడంతో ఈ గ్రామాల పరిధిలో పోటీకి సిద్ధమవుతున్న అభ్యర్థులు మాత్రం భారీ కసరత్తును చేస్తున్నారు. తమ సామాజిక వర్గంతో పాటు ఇతర సామాజిక వర్గాల వారిని కలుస్తూ మద్దతును కూడగడుతున్నారు. ఈ ఎన్నికలు పార్టీ రహితంగా జరగడం, పార్టీ గుర్తు లేకపోవడం వారికి కలిసి వస్తుంది. అధికార కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థులు కూడా ప్రభుత్వం చేస్తున్న పనులను వివరిస్తూనే ప్రచారం కు సిద్ధం అవుతున్నారు.తాము ఏ పార్టీలో ఉన్నా సర్పంచ్ గా ఎంపికైతే అందరితో కలిసి పనిచేస్తానని హామీ ఇస్తున్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన దాసరి అశోక్



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 3/అక్షరం న్యూస్ :

కేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామంలో బిజెపి పార్టీ అభ్యర్థి దాసరి అశోక్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాంకాల భాస్కర్ కి తమ మద్దతు ప్రకటించి తమ అభ్యర్థిత్వాన్ని విరమించుకొని గ్రామ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ పార్టీలో చేరినారు. వారికి టిఆర్ఎస్ మండల పార్టీ తరఫునుంచి గ్రామ పార్టీ తరఫునుంచి ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా దాసరి అశోక్ మాట్లాడుతూ అధికార పార్టీ అభ్యర్థినీ ఓటమిపాలు చేయడమే ఎజెండగా బీఆర్ఎస్ పార్టీలో చేరానని, నేను పోటీలో ఉండడం మూలంగా ప్రత్యర్థి అభ్యర్థి గెలిచే అవకాశం ఉందని, ఇద్దరు యువకులం ఒకటైయ్యమని అన్నారు. బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గెలుపు కోసం తన వంతు ఆర్థిక సహాయంతో పాటు గ్రామంలోని వాడవాడల తిరుగుతూ గెలుపు కోసం కృషి చేస్తానని ఈసందర్భంగా అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ పల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు బీ .రామ్మోహన్ రెడ్డి, ఉప్పల్ రెడ్డి , మాజీ ఎంపిటిసి యాకమల్లు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పి కొమురమల్లు,మాజీ ఎంపిటిసి జి రాజు తదితరులు పాల్గొన్నారు .

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609